మెదక్ సంగారెడ్డి సిద్దిపేట 1
నవతెలంగాణ
శనివారం 15 జులై 2023

రైతన్నకు గోవులను అందజేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-అమీన్‌పూర్

రైతు కుటుంబ పోషణలో అండగా నిలిచే గోసంపదను రైతుల కు అందించి మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. అమీన్‌పూర్ మండలం కిష్టారెడ్డిపేట, సుల్తాన్ పూర్ గ్రామాలతో పాటు గుమ్మడి దల మండల పరిధిలో వివిధ గ్రామాలకు చెందిన రైతులకు బీరంగూడ గోశాల నుండి గోశాల నిర్వాహకులతో చర్చించి 40 ఆవులను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో గుమ్మడిదల మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులకు సంబంధించిన బర్రెలు, ఆవులు వివిధ కారణాలతో మృతి చెందాయన్నారు. దీంతో రైతులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయారన్నారు. వారిని ఆదుకోవాలన్న మానవతా దృక్పథంతో గోవులను పంపిణీ చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 40 గోవులను అందించామని, త్వరలోనే మరిన్ని పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అనంతరం గోశాల నిర్వాహకులు ఎమ్మెల్యే జీఎంఆర్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ ఎంపీపీ దేవానందం, జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, కృష్టారెడ్డిపేట సర్పంచ్ కృష్ణ, తహసిల్దార్ దశరథ్, ఎంఈఓ రాథోడ్, సీనియర్ నాయకులు రాజు, గోశాల నిర్వాహకులు దామోదర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



బీసీ కాలనీలో 59 జీవో సమగ్ర విచారణ

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

59 జీవో సమగ్ర విచారణ వేగవంతంగా జరుగుతోంది.శుక్రవారం బొల్లారం మున్సిపల్ పరిధిలోని బీసీ కాలనీ ఇతర మండలాలకు చెందిన రెవెన్యూ అధికారులు బృందంగా ఏర్పడి సమగ్ర విచారణ వేగవంతం చేశారు.



సూపరింటెండెంట్ ఆంజనేయులను సస్పెండ్ చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ఉమ్మడి మెదక్ జిల్లా సాంఘీక సంక్షేమ గురుకులాల ఆర్‌సీఓ కార్యాలయంలో సూపెరింటెండెంట్‌గా విధులు నిర్వహి స్తున్న ఆర్.ఆంజనేయిలును వెంటనే సస్పెండ్ చేయాలని స్థానిక ఐబీలో శుక్రవారం పలువురు ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు ఎం. సురేష్, తెలంగాణ సోషల్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి ఎల్. వేణుగోపాల్, జన జాగృతి సేన అధ్యక్షులు బంగారు కృష్ణ సంయుక్తంగా మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలో గురుకులాల పరిస్థితి చాలా దారుణంగా మారిందన్నారు. ఉద్యోగస్తులు పనిచేయనప్పటికీ.. ప్రిన్సిపాల్‌లను ఒత్తిడి చేసి శాలరీలను క్లయిమ్ చేయిస్తూ సూపరింటెండెంట్ ఆంజనేయులు అవినీతికి పాల్పడుతున్నాడని ఆరోపించారు.గురుకులాల్లో పార్ట్ టైమ్ ఉపాధ్యాయులను నియామకం చేపట్టాలని ప్రభుత్వం సూచిస్తే.. ఎలాంటి సీనియారిటీ చూడకుండా, ఉన్నత విద్యార్హతలు పాటించకుండా డబ్బులు ఇచ్చినవారికే ఉద్యోగాలు ఇస్తుడన్నారు. సోషల్ వెల్ఫేర్ గురుకులాల్లో గత 10 ఏండ్ల నుంచి ఆయన హయాంలో ఔట్ సోర్సింగ్ నియామకాల్లో ఎలాంటి రోస్టర్ విధానం పాటించకుండా నియామకాలు జరిపి ఉద్యోగాలను అమ్ముకుంటూ లక్షల రూపాయలను సొమ్ముచేసుకుంటున్నారని ఆరోపించారు. గత 10 ఏండ్లుగా ఎలాంటి ట్రాన్స్‌ఫర్స్ లేకుండా ఒకే స్థానంలో విధులు నిర్వహిస్తున్నాడన్నారు. ఈ విషయమై పలుమార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి ఆంజనేయులు అక్రమ సంపాదన పై విచారణ చేయాలన్నారు. లేనిపక్షంలో గురుకులాల సమస్యలపై పెద్ద ఎత్తున ఉద్యమాలకు సంసిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు గంజి హర్షిత్, యువజన సంఘం నాయకులు కలకుంట్ల అనిల్, జిల్లా ముదిరాజ్ సంఘం నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతులకు రూ.2 లక్షల ఉచిత ప్రమాద బీమా

నవతెలంగాణ-గుమ్మడిదల



హెరిటేజ్ ఫుడ్స్ సంస్థ ద్వారా పాడి రైతులకు రెండు లక్షల ఉచిత ప్రమాద బీమా సౌకర్యంతో పాటు పశువుల ఉచిత వైద్య సౌకర్యం కల్పిస్తున్నామని హెరిటేజ్ సంస్థ జోనల్ అధికారి సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం రైతు సంఘం వద్ద హెరిటేజ్ ఫుడ్స్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పాడి రైతు అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. పాడి రైతులు ఆర్థికాభివృద్ధి చెందాలనే దృఢ నిశ్చయంతో హెరిటేజ్ ఫుడ్స్ సంస్థ ఉన్నట్లు చెప్పారు. అందుకు రైతుల శ్రేయస్సు కోసం వారికి ఎలాంటి అపాయం కలిగినా సంస్థ నుండి ఉచితంగా రెండు లక్షల ప్రమాద బీమాను అందజేయనున్నట్లు తెలిపారు. హెరిటేజ్ ఫుడ్స్ సంస్థ అంద జేసే సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. హెరిటేజ్ ఫుడ్స్ సంస్థ పాల కేంద్రంలో పాలు పోసి ప్రతీ రైతు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. హెరిటేజ్ సంస్థలో అధికంగా పాలు పోసే రైతులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెరిటేజ్ ఫుడ్స్ సంస్థ రీజినల్ మేనేజర్ నర్సింగరావు, రాష్ట్ర మాజీ రైతు సంఘం అధ్యక్షుడు ఉత్తమ రైతు అవార్డు గ్రహీత మంద బలరాంరెడ్డి, హెరిటేజ్ ప్లాంట్ మేనేజర్ కట్టోజు నాగాచారి, రైతులు ఆనంద్ యాదవ్, సతిరెడ్డి, బాలరెడ్డి, వినోద్ యాదవ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్షిప్స్ విడుదల చేయాలి

నవతెలంగాణ-జోగిపేట

విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని వైయస్సార్ తెలంగాణ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు టి.నరేష్ శుక్రవారం ఓ ప్రకటలో డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలను ఇప్పటివరకు పంపిణీ చేయలేదన్నారు. ఉపాధ్యాయ, లెక్చరర్స్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, విద్యారంగంలో విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్తీక్, శ్రీమంత్, భాస్కర్, మధు తదితరులు పాల్గొన్నారు.


ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి

నవతెలంగాణ-సంగారెడ్డి



బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అశ్వంత్ ఆధ్వర్యంలో ఓల్డ్ బస్టాండ్ దగ్గర గల బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అన్యాయా లపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అశ్వంత్ మాట్లాడుతూ.. దళితులని సీఎం చేస్తా నని చెప్పి.. చేయకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తా అని చెప్పి ఏ ఒక్కరికి ఇవ్వలేదన్నారు. డబుల్ బెడ్ రూమ్, దళితబంధు ఇస్తానని చెప్పి దళితులను మోసం చేసిందని దుయ్యబెట్టారు. అవకాశం దొరికిన ప్రతీసారి దళితులను బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేస్తున్నదని ఆరోపించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని.. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి ఎస్సీ మోర్చా నాయకులు గోపాల్, బిచ్చప్ప, కౌన్సిలర్ నాయి కోటి రమేష్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు రవిశంకర్, బీజేవైఎం అధ్యక్షుడు వినోద్, శ్రీకాంత్, కిరణ్, ఆదిత్య, బుజ్జప్ప, పిడి. సందీప్ పాల్గొన్నారు.

శారీరక ధృడత్వం పెంపొందించుకోవాలి



నవతెలంగాణ-హత్నూర

నేటి సమాజంలో మానసిక ధృఢత్వంతో పాటు శారీరక ధృడత్వం పెంపొందించుకోవడం ఎంతో అవసరమని సర్పంచ్ మచ్చ విజయలక్ష్మి నరేందర్, ప్రధానోపాధ్యాయులు సత్యం అన్నారు. హత్నూర మండలంలోని సిరిపురం గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత సంవత్సర నరకాలంగా వారియ ర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఇండియా ఆధ్వర్యంలో మాస్టర్ ఎన్. పోచయ్య బాలికలకు ఉచిత మార్షల్ ఆర్ట్స్ శిక్షణ ఇచ్చారు. అందులో భాగంగా బ్లాక్ బెల్ట్ సాధించిన 20 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు బెల్టులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం కఠోర సాధన చేసి బ్లాక్ బెల్ట్ సాధించడం గర్వించదగ్గ విషయమని, ఆపద సమయంలో ఆత్మ రక్షణ విద్యగా మార్షల్ ఆర్ట్స్ ఉపయోగప డుతుందన్నారు. దీంతో పాటు కిక్ బాక్సింగ్, ఉషు వంటి మార్షల్ ఆర్ట్స్ క్రీడల్లో మాస్టర్ పోచయ్య విద్యార్థులకు తగిన రీతిలో తర్ఫీదునిస్తూ రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయిలలో రాణించేలా ప్రోత్సహిస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఆగస్టు నెలలో జార్ఖండ్ రాష్ట్రంలో నిర్వహిస్తున్న కిక్ బాక్సింగ్ జాతీయస్థాయి పోటీలలో పాఠశాలకు చెందిన మహేష్ గౌడ్, ప్రణవి, స్పందన పాల్గొన న్నారు. బీహార్లో నిర్వహించనున్న ఉష్ణ జాతీయస్థాయి పోటీల్లో పాల్గొననున్న స్పందన, మహేష్ గౌడ్, భానుప్రియ, వర్షిత, ప్రణవి, బాలరాజ్‌లను వారు అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సత్యం, సర్పంచి విజయలక్ష్మి నరేందర్, వారియర్ మార్షల్ ఆర్ట్స్ ఫౌండర్, డైరెక్టర్, చీఫ్ ఎగ్జామినర్, కిక్ బాక్సింగ్ ఇంటర్నేషనల్ కోచ్ పోచయ్య, ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

వ్యాధుల ముసురు

- సీజనల్ రోగాల పట్ల జెర పైలం
- డెంగీ, మలేరియా, డయేరియా జ్వరాలు
- పరిసరాల పరిశుభ్రతపై అవగహన
- ఆరోగ్య శాఖ ముందస్తు ప్రమాణికలు : డీఎంహెచ్ఓ





వానా కాలం షురూ అయ్యింది. వ్యాధులు ముసురుకోనున్నాయి. సీజనల్ రోగాలు ప్రబలితే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తది. వర్షాలు కురియడంతో గాలి, నీరు, వాతావరణ మార్పుల వల్ల దోమలు, ఈగలు వ్యాప్తి చెందుతాయి. వాటి వల్ల డెంగీ, మలేరియా, డయేరియా, చికెన్ గున్యా, టైఫాయిడ్, జలుబు, మెదడు వాపు వంటి వ్యాధులు ప్రబలనున్నాయి. ఇప్పటికే చిన్నపిల్లలు జ్వరాలతో ఆసుపత్రుల పాలవుతున్నారు. సీజనల్ వ్యాధుల నివారణ కోసం వైద్య ఆరోగ్య శాఖ ముందస్తు ప్రణాళికల్ని సిద్ధం చేసింది.

నవతెలంగాణ-మెదక్‌ప్రాంతీయప్రతినిధి

సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో వరుసగా వర్షాలు కురుస్తున్నాయి. వాతావరణంలో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. చలి గాలులు వీస్తున్నాయి. వాతావరణంలో తేమ శాతం పెరిగుతోంది. వర్షపు నీరు పల్లపు ప్రాంతాల్లో నిల్వ ఉండడం, బిరద పేరుకుపోవడం, చెత్తాచెదారం పోగవ్వడంతో దోమలు వృద్ధి చెందుతున్నాయి. పట్టణాల్లో ఎంత శుభ్రం చేసినా లోతట్టు ప్రాంతాల్లో డ్రైయినేజీ, వరద నీరు నిలుస్తుంది. డ్రైయినేజీలు, నాలాల్లో చెత్తలో దోమలు విపరీతంగా వృద్ధి చెందుతున్నాయి. గ్రామాల్లో సైతం పది రోజులుగా గ్రామ పంచాయతీ కార్మికులు, ఉద్యోగుల సమ్మె వల్ల ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయింది. దీంతో వ్యాధులు ప్రబలేందుకు కారకమైన దోమలు, ఈగలు, ఇతర బ్యాక్టీరి యాలను నివారించేందుకు మున్సిపాలిటీలు, గ్రామ పంచా యతీలు చర్యలు తీసుకోవాలి. ప్రజలు కూడా అవగహన కల్గి ఉండాలి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. కలు షిత ఆహారం తీసుకోకూడదు. గాలి, నీరు, వాతావరణం, ఆహారం విషయంలో జాగ్రతలు పాటించాలని, వేడి ఆహార పదార్థాలను తీసుకోవడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.

టైఫాయిడ్..

కలుషితమైన ఆహారం, కలుషితమైన నీరు తీసుకోవడం ద్వారా టైఫాయిడ్ బారిన పడతారు. ఈ బ్యాక్టీయా ప్రేగునాళాల ద్వారా వ్యాపించి ప్రేగు గోడల్లోకి చొచ్చుకొని పోయి రక్తంలో ప్రవేశిస్తుంది. టైఫాయిడ్ జ్వర లక్షణాల్లో జ్వరం ఎక్కువగా 104 ఫారన్‌హీట్ డిగ్రీ ఉండి తగ్గకపోవడం, విపరీతమైన ఎమటలు, గ్యాస్ట్రో ఎంటిరెటీస్, రక్తం లేని విరేచనాలు అవుతాయి. అరుదైన సందర్భాల్లో సరైన సమయంలో చికిత్స పొందని టైఫాయిడ్ జ్వరంతో మరణం కూడా సంభవించేందుకు అవకాశముంది.

మలేరియా...

మలేరియా దోమల ద్వారా వ్యాపిస్తుంది. రక్తంలో పరాన్నజీవులు చేరినప్పుడు మలేరియా సోకుతోంది. పరాన్న జీవులు తమ ఆహారం కోసం తాము నివసిస్తున్న మనిషిపైనే ఆధారపడతాయి. మనిషిని కుట్టినప్పుడు లాలా జలాల్ని వదులుతుంది. ఆ లాలాజలంలో స్పోరోజాయిట్స్ ఉంటాయి. అవి మనిషి శరీరంలోకి ప్రవేశిస్తాయి. అక్కడి నుంచి అవి విరోజాయిట్స్‌గా కాలేయం, ఎర్రరక్త కణాల్లో పరిణతి చెందుతాయి. ఇలా పరిణతి చెందిన మీరోజాయిట్స్ ద్వారా వ్యాధి లక్షలణాలు కనిపిస్తాయి. అన్ని దోమలు మలేరి యాను వ్యాప్తి చేయవు. కేవలం అనోఫిలస్ అనే జాతి దోమ వల్ల మాత్రమే మనుషులకు మలేరియా సోకుతుంది. గర్భం లో ఉన్న శిశువులకు తల్లి నుంచి వ్యాధి రావచ్చు. వ్యాధిగ్రస్తుని రక్తం ఎక్కించడం వల్ల కూడా వ్యాపిస్తుంది. మలేరియా సోకిన వాళ్లకు వాడిన సిరింజిని వాడడంతో కూడా మలేరియా బారిన పడతారు.

డెంగీ..

ఎడిస్ ఈజిప్ట్ అనే దోమకాటుతో డెంగీ బారిన పడ తారు. ఈ దోమ పగటిపూట మాత్రమే కుడుతుంది. దోమ కుట్టినప్పుడు ఒళ్లంతా దద్దర్లు కనిపిస్తాయి. ఈ దోమ కుట్టడంతో వైరల్ జ్వరం మాదిరిగానే అకస్మాత్తుగా జ్వరం వస్తుంది. తలనొప్పి, ఒళ్లునొప్పులు, కీళ్ల నొప్పులుతో ఎముక లు విరిగేంత నొప్పి కల్గినట్లు అనిపిస్తుంది. శరీరం అంతరా ల్లో రక్తస్రావం అయ్యే ప్రమాదం ఉంటది. ఉదరభాగాల, చర్మంపై ఎర్రగా కందినట్లు చిన్న చిన్న మొటిమలు కనిపి స్తాం యి. పేట్‌లేట్స్ తగ్గిపోయి రోగి పరిస్థితి విషమంగా మారుతుంది.

మెదడు వ్యాపు..

జపనీస్ బీవైరస్ అనే సూక్షజీవి దోమల ద్వారా ఈ వ్యా ధి సోకుతుంది. పందులు, పశువులు, పక్షుల్లో వైరస్ స్థావ రాలుంటాయి. వీటిని కుట్టిన దోమలు మనిషిని కుడితే వ్యా ప్తి చెందుతుంది. ఈ వ్యాధి సోకిన వారిలో మూడో వం తు మంది ప్రాణాప్రాయ పరిస్థితికి వెళ్తారు. పక్షవాతం, జ్ఞాప కశక్తి కోల్పోవడం, బుద్ధి మాంద్యం, వినికిలోపం, దృష్టిలోపం వంటి అంగవైకల్యాలతో జీవితాంతం బాదపడాల్సి వస్తుం ది. వెంటనే వైద్యుల్ని సంప్రదించి చికిత్సలు చేయించుకోవాలి.

డయేరియా..

డయేరియా(అతిసార) బారినపడినప్పుడు విరేచనాలతో పాటు జ్వరం, వాంతులవుతాయి. దాహం ఎక్కువ కావడం జరుగుతుంది. నీరసం, గుండెదడ, నోరు ఎండిపోవడం, చర్మం పొడిబారిపోవడం, కడుపునొప్పి లక్షణాలు కనిపిస్తా యి. చిన్నపిల్లల్లో డీహైడ్రేషన్ ఎక్కువైతే నాడి వేగం తగ్గుతుంది.

చికెన్‌గున్యా..

చికెన్‌గున్యా ఒక వైరస్ వ్యాధి. ఇది ఏడెస్ అనే దోమకాటుతో వస్తుంది. వ్యాధి సోకిన రోగికి తీవ్రమైన జ్వరం, కీళ్ల నొప్పులు వస్తాయి. రెండు మూడు రోజులు జ్వరం ఉటుంది. ఆ తర్వాత జ్వరం తీవ్రత తగ్గినా కీళ్లనొప్పులు తగ్గవు.

సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు : గాయత్రీదేవి, డీఎంహెచ్ఓ



సీజనల్ వ్యాధుల నివా రణ కోసం ముందస్తు యాక్ష న్ ప్లాన్ ఉంది. వ్యాధు లకు కారకమైన దోమలు, ఈగలు, బ్యాక్టీరియా వ్యాప్తి చెంద కుండా జాగ్రతలు తీసుకు నేందుకు చర్యలు తీసుకుంటున్నాం. పరిసరాల పరి శుభ్రత, సీజన్ దోమల వృద్ధి చెందకుండా ఎలా నివారించాలి, వ్యాధ ులు ప్రబలితే చికిత్స పొందేం దు కు ఉన్న సదుపాయాలేంటి అనే విషయాలు కరపత్రం, పోస్ట ర్లు వేసి ప్రచారం చేశాం. వ్యాధు లు ప్రబలేందుకు అవకా శమున్న స్పాట్స్‌ను ముందే గుర్తించి అక్కడ పరిస రాలను శుభ్రం చేయడం, బ్లీచింగ్, ఇతర క్రియ నివారణ మందుల్ని పిచికారి చేయించడం జరుగుతుంది. ఆసు పత్రులు, గ్రామ పంచాయతీల సమన్వయంలో కమిటీలున్నాయి. వ్యాధులు ప్రబలిన వెంటనే మొబైల్ క్యాంపులు ఏర్పాటు చేసి చికిత్స అందించేందుకు అన్ని ఏర్పాట్లున్నాయి. జిల్లాలో ప్రస్తుతం సీజనల్ వ్యాధుల ప్రభావం లేదు. జులై, ఆగస్టు, సెప్టెంబర్ వరకు ప్రజలు జాగ్రతలు తీసుకోవాలి. వైద్య సిబ్బంది కూడా అప్రమత్తంగా ఉంటుంది. సీజనల్ వ్యాధులకు సంబంధించి ఏ చిన్న లక్షణం కనిపించిన వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసు పత్రుల్ని సంప్రదించాలి. వైద్యుల సూచన మేరకు చికిత్స పొందాలి. డెం గీ ఎక్కువగా ప్రబలితే డెంగీ నిర్ధారణ కిట్లు, బ్లడ్ బ్యాంకులు, కంపోనెంట్ ఆపరేట ర్లు అందుబాటులో ఉన్నారు.

రోజుకు రూ.178తో బతికేదెట్టా?

- 73 షెడ్యూల్డ్ ఎంపాయిమెంట్‌లో కనీస వేతన సవరణ చేయాలి
- కేసీఆర్‌కు ఎన్నికల్లో కార్మికుల ఓట్లు అక్కరలేదా..?
- వేతనాలు సవరించకపోతే సమరశీల ఉద్యమం
- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కలెక్టరేట్ల ఎదుట సీఐటీయూ ఆధర్యంలో ధర్నాలు

నవతెలంగాణ- మెదక్ ప్రాంతీయ ప్రతినిధి, మెదక్, సిద్దిపేట కలెక్టరేట్

ఒక కుటుంబం బతికేందుకు రోజుకు రూ.178 సరిపోతాయని ప్రధాని మోడీ ప్రకటించడం విడ్డూరంగా ఉన్నదని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. శుక్రవారం సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లా కలెక్టరేట్‌ల ఎదుట సీఐటీయూ ఆయా జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సంగారెడ్డిలో నిర్వహించిన ధర్నాలో ముఖ్య అతిథిగా చుక్క రాములు పాల్గొని మాట్లాడగా.. మెదక్‌లో సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మహేందర్‌రెడ్డి, బసవరాజ్, సిద్దిపేటలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్.ఎల్లయ్య, కే.గోపాలస్వామి మాట్లాడారు. ఇబ్బడి ముబ్బడిగా పెరుగుతున్న ధరల్ని అదుపు చేయడం చేతకాని కేంద్ర ప్రభుత్వానికి కార్మికులకు కనీస వేతనాలు పెంచేందుకు కూడా మనసు రాలేదని హెద్దేవ చేశారు. రాష్ట్రంలో షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్ కార్మి కులు కోటి మంది వరకు ఉన్నారని, వీరి ఓట్లు కేసీఆర్‌కు అవసరం లేదా అని ప్రశ్నించారు. బీజేపీకి వ్యతిరేకంగా బీఆర్ఎస్ చేస్తున్న పోరాటం జయప్రదం కావాలంటే కార్మిక వర్గం మద్దతు అవసరముంటుందన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కనీస వేతనాల్ని సవరించాలని డిమాండ్ చేశారు. కనీస వేతన చట్టం-1948 ప్రకారం ప్రతి ఐదేళ్లకోసారి కనీస వేతనాల జీవోలను సవరించాల్సి ఉందన్నారు. 15 ఏళ్లుగా కనీస వేతనాల జీవోలను సవరించకపోవడం వల్ల కోటి మంది కార్మికులు శ్రమ దోపిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనాల్ని సవరించి రూ.26 వేలుగా నిర్ణయించి జీవోలు విడుదల చేయాలన్నారు. 2021లో విడుదల చేసిన ఐదు రంగాల కనీస వేతన జీవోలను వెంటనే గెజిట్ చేయాలని డిమాండ్ చేశారు. సాఫ్ట్‌డ్రింక్స్ అండ్ ఎరేటెడ్ వాటర్ జీవో, 2006లోల బ్రేవరీస్ అండ్ డిస్టిలరీస్, జనరల్ ఇంజనీరింగ్, కెమికల్ అండ్ ఫార్మా వంటి షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్ కనీస వేతనాల జీవోలు 2007లో వచ్చాయని గుర్తు చేశారు. ఇప్పటికి మూడు సార్లు సవరించాల్సి ఉన్నా 15 ఏండ్లుగా పట్టించుకోవడం లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కనీస వేతన చట్ట నిబంధనల ప్రకారం కనీస వేతన సలహా మండలిని ఏర్పాటు చేసినప్పటికీ అవి చేసిన రికమండేషన్లను మాత్రం పెండింగ్‌లో పెట్టిందన్నారు. 2021 జూన్‌లో లేబర్ డిపార్ట్‌మెంట్ ఐదు రంగాల జీవోలను సవరించి కనీస వేతనం రూ.18019 నిర్ణయిస్తూ ఫైనల్ నోటిఫికేషన్ విడుదల చేసినప్పటికీ ఇప్పటికీ గెజిట్ చేయలేదన్నారు. ధరలకు అనుగుణంగా కనీస వేతనాల్ని సవరించి అమలు చేయాలని, లేని పక్షంలో ఉద్యమాలను మరింత సమరశీలింగా నిర్వహిస్తామని హెచ్చరించారు.

కేసీఆర్ కార్మికుల పక్షమా..? యాజమాన్యాల పక్షమో తేల్చుకోవాలి: జే.మల్లిఖార్జున్

కనీస వేతనాల విషయంలో సీఎం కేసీఆర్ కార్మికుల పక్షమో..? లేక యాజమాన్యాల పక్షమో తేల్చుకోవాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.మల్లిఖా ర్జున్ అన్నారు. 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్‌లో కనీస వేతనాల జీవోలను సవరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జీపుజాతా నిర్వహించామన్నారు. ఆ సంద ర్భంగా కార్మికుల్ని కలిసి మాట్లాడిన సందర్భంలో అనేక విషయాలు తెలిశాయన్నారు. వలస కార్మికులతో ఫార్మా, కెమికల్ కంపెనీల్లో రోజుకు 12 గంటల పాటు పనిచే యిస్తూ శ్రమ దోపిడికి పాల్పడుతున్న పరిస్థితి ఉందన్నారు. యాజమాన్యాల వత్తిడి వల్లనే రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతన జీవోలను సవరించడంలేదన్నారు. కేసీఆర్ మోడల్‌గా తీసుకోవాల్సింది మోడీ ప్రకటించిన రూ.178 కాదని, కేరళలలో ఇస్తున్న రూ.700లను అని సూచించారు. ఈ ధర్నా కార్యక్రమం అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమాల్లో సంగారెడ్డిలో సీఐటీయూ జిల్లా కోశాధికారి నాయిని నర్సింహ్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కె.రాజయ్య, పాండురంగారెడ్డి, నాగేశ్వర్‌రావు, ప్రవీణ్‌కు మార్, సహాయ కార్యదర్శులు మహిపాల్, ఎం.యాదగిరి, సురేష్, విద్యాసాగర్, మెదక్‌లో సీఐటీయూ జిల్లా ఉపాధ్య క్షులు నాగేందర్ రెడ్డి, సిద్దిపేటలో సీఐటీయూ జిల్లా ఉపాధ్య క్షులు దాసరి కళావతి, బండ్ల స్వామి, జిల్లా సహాయ కార్యదర్శులు చొప్పరి రవికుమార్, ఇప్పకాయల శోభ, జిల్లా కమిటీ నాయకులు వేణుగోపాల్, రంగారెడ్డి, సురేష్, రాములు, కర్ణాకర్,వెంకటేష్, కిష్టయ్య, నూరబి,లక్ష్మీమల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



సంగారెడ్డిలో..





మెదక్‌లో..



సిద్దిపేటలో..

రైతులను తప్పుదోవ పట్టిస్తున్న కాంగ్రెస్

- రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తున్నాం
- రాయపోల్ పర్యటనలో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-రాయపోల్

24 గంటల ఉచిత విద్యుత్‌పై టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను మెదక్ పార్లమెంట్ సభ్యులు, బీఆర్ఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొత్త ప్రభాకర్‌రెడ్డి ఖండించారు. రైతులను కాంగ్రెస్ పార్టీ తప్పుదోవ పట్టిస్తున్నదని మండిపడ్డారు. రాయపోల్ మండల ంలోని పలు గ్రామాల్లో ఎంపీ శుక్రవారం పర్యటించారు. అంకిరెడ్డి పల్లి గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర ఫర్టిలైజర్ దుకాణం ప్రారంభించారు. వీరనగర్ గ్రామంలో కొండపోచమ్మ పెండింగ్‌లో ఉన్న కాల్వ పనులను పరిశీలించారు. రామ్ సాగర్ గ్రామంలో గౌడ సంఘం భవనానికి, ముదిరాజ్ సంగం భవనానికి శంకుస్థాపన చేశారు. సయ్యద్‌నగర్ గ్రామంలో ఈదుగా నిర్మాణానికి శంకుస్థా పన చేశారు. రామారం గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అంగన్వాడి కేంద్రం నిర్మాణానికి నిధ ులు మంజూరు చేయాలని అంగన్వాడి టీచర్ వినతిపత్రం అందజేశారు. గొల్లపల్లి గ్రామంలో బాధిత కుటుంబాన్ని పరామర్శిం చారు. టెంకంపేట గ్రామం సందర్శించి గ్రామ సమస్యలు తెలుసుకుని కార్యకర్తలతో మాట్లాడారు. అనంతరం ఎంపీ కొత్త ప్రభాకర్ మాట్లాడుతూ.. రైతుల సంక్షేమానికి, అభివృద్ధి కోసం దేశంలో ఏ రాష్ట్రంలో లేని పథకాలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్నదన్నారు. వ్యవసాయానికి సాగునీరు అందించ డానికి కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మల్లన్నసాగర్, కొండపోచమ్మ ప్రాజెక్టు లు నిర్మించి ఆకుపచ్చని పల్లె సీమలగా మార్చడానికి కృషి చేస్తున్నామన్నారు. వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెం టు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. అక్కడ కృడ పెండింగ్‌లో ఉన్న కొండపో చమ్మ కాలువల పనులను త్వరగా పూర్తిచేసి మండలంలోని అన్ని గ్రామాల చెరువులు నింపాలని సదరు కాంట్రాక్టర్‌తో మాట్లాడడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అవసరం లేదని కేవలం మూడు గంటలు మాత్రమే విద్యుత్ ఇస్తే సరిపోతుందని, రైతులను అవమానపరిచే విధంగా మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. రేవంత్ రెడ్డి తెలంగాణ రైతంగానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికలలో మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ వెంకట్ రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షులు మున్నా, పిఎసిఎస్ వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, వైస్ ఎంపీపీ రాజిరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు వెంకట నరసిం హారెడ్డి, సంధ్యారాణి గణేష్, చంద్రశేఖర్, కరుణాకర్, ప్రవీణ్, మౌలానా, మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, ఎంపీటీసీ వెంకట య్య, రాష్ట్ర యువజన విభాగం నాయకులు రాజిరెడ్డి, ఏఎంసి డైరెక్టర్ మల్లేశం, మాజీ ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్ గుప్తా, ఉపసర్పంచ్ రాజిరెడ్డి, బాబు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ. విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో బోనాల పండగను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అస్తబల్‌లో గల దుర్గామాత ఆలయంలో, పి. అర్‌పల్లిలో గల మైసమ్మ, పోచమ్మ ఆలయంలో బోనాలు సమర్పిం చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యవ ర్గంతో పాటు పలువురు న్యాయ వాదులు స్థానిక పి.స్.ఆర్. గార్డెన్‌లో సహపంక్తి బోజనాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు వి.మహేష్, ఎక్రిష్ణ, రాంరెడ్డి, రాంరెడ్డి, శ్రీనివాస్, పి.మానిక్ రెడ్డి, బి. దయాకర్ రెడ్డి, ఎం.నాగరాజు, అరుణ కుమారి, ఎం.సతీష్, కె.రాములు, మహిళ న్యాయ వాదులు అనురాధ రెడ్డి, లక్ష్మి, మంజుల, మాధవి, వినీలా రెడ్డి, గౌతమి, రమదేవి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ సిబ్బందిపై బెదిరింపులు ఆపాలి

- సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె ఆగదు
- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు

నవతెలంగాణ-పటాన్‌చెరు

గ్రామపంచాయతీ సిబ్బందిపై అధికారుల బెదిరింపులు ఆపాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. కనీస వేతనం, పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ గత తొమ్మిది రోజులుగా కార్మికులు సమ్మె చేస్తున్న విషయం విధితమే. అయితే శుక్రవారం వారి సమ్మెను నాగేశ్వరావు సందర్శించి పూర్తి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సూర్యోదయానికి ముందే గ్రామాలలో పాశుద్య నిర్వహణలో కష్టపడి పనిచేసే కార్మికులకు, సిబ్బందికి కనీస వేతనాలు రావడం లేదన్నారు. దీంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారి సమస్యల పరిష్కారానికి తొమ్మిది రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గు చేటన్నారు. దీనికితోడు సమ్మె చేస్తున్న కార్మికులను విధుల నుంచి తొలగిస్తామని అధికారులు బెదిరిస్తున్నారని.. వెంటనే ఈ బెదిరింపులను ఆపాలన్నారు. సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. పటాన్ చేరు నియోజక వర్గంలో గత 2 నెలలుగా జీతాలను ఇవ్వలేదన్నారు. కార్మికులు అడుగుతున్నది గొంతెమ్మ కోరికలు కాదని కనీస వేతనం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, రాములు, పోచయ్య చెన్నయ్య, లక్ష్మాయ్య తదితరులు పాల్గొన్నారు.



గురుకుల టీచర్ల నిరసన దీక్షను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

అన్ని మేనేజ్మెంట్లలో పనిచేస్తున్న గురుకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోరుతూ జూలై 17న జిల్లా కలెక్టరేట్ వద్ద నిర్వహించ తలపెట్టిన నిరసన దీక్షను జయప్రదం చేయాలని టీఎస్ యూటీఎఫ్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బి సాయిలు పిలుపునిచ్చారు. శుక్రవారం సంగారెడ్డి పట్టణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలను సందర్శించి నిరసన దీక్ష కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ.. 6 మేనేజ్మెంట్లలో పనిచేస్తున్న గురుకుల టీచర్లకు పారిటీ స్కేల్స్ ఇవ్వాలన్నారు. హెల్త్ కార్డ్స్ జారీ చేయాలని కోరారు. కెరిటేకర్స్, డిప్యూటీ వార్డెన్ నియా మకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పని ఒత్తిడి తగ్గించాలని.. తదితర డిమాండ్లతో రాష్ట్రవ్యాప్తంగా జూలై 17న జిల్లా కేంద్రాల్లో నిరసన దీక్షలు జరుగుతున్నాయన్నారు. ఈ సందర్భంగా సంగారెడ్డిలోని కలెక్టరేట్ వద్ద ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర సన దీక్ష కొనసాగుతుందన్నారు. ఎక్కువమంది ఉపాధ్యాయిని, ఉపాధ్యాయ మిత్రులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ సంగారెడ్డి మండల అధ్యక్షులు ఎం. విజయానంద్ కార్యదర్శి జ్యోతి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





'ధూప దీప నైవేద్యం'తో అర్చకులకు ఉపాధి



నవతెలంగాణ-సంగారెడ్డి

ధూప దీప నైవేద్యం పథకం సీఎం కేసీఆర్ నిధులు కేటాయించి.. ఆలయ అర్చకులకు ఉపాధిని కల్పిస్తున్నారని తెలంగాణ హ్యాండ్లూమ్ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మెన్ చింతా ప్రభాకర్ అన్నారు. శుక్రవారం సంగారెడ్డి పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో అర్చకులు మర్యాదపూర్వకంగా చింతా ప్రభాకర్‌ను కలిసి సన్మానించారు. దూప దీప నైవేద్యం కింద రూ.10 వేలు మంజూరు చేసినందుకు సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గంలో మొత్తం 32 మంది అర్చకులకు దూప దీప నైవేద్యం అందుతున్నదని చింతా ప్రభాకర్ అన్నారు. బతుకుదెరువు కోల్పోతున్న బ్రాహ్మణులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో ఉపాధి దొరికిందన్నారు. తదనంతరం అర్చకులు వేదమంత్రాలతో చింతా ప్రభాకర్‌ని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పండితులు, బీఆర్ఎస్ నాయకులు వెంకటేశ్వర్లు, జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్



నవతెలంగాణ-కల్హేర్

మండల కేంద్రమైన నిజాంపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త అలిగే పోచయ్య ప్రమాదవశాత్తు ఇటీవలే మృతి చెందాడు. దీంతో అతినికి పార్టీ ఇన్సూరెన్స్ డబ్బులు రెండు లక్షలు మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించిన చెక్కును శుక్రవారం ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి తనయుడు బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు మహారెడ్డి రోషన్‌రెడ్డి స్వయంగా మృతుని ఇంటికి వెళ్లి స్థానిక సర్పంచ్ జగదీశ్వర చారి, ఖేడ్ వైస్ ఎంపీపీ సాయిరెడ్డితో కలిసి మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ సభ్యత్వం తీసుకున్న ప్రతీ ఒక్కరికీ ఎల్లవేళలా పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామచందర్ పాటిల్, నాయకులు అంజయ్య, మార్చుల్ తదితరులు పాల్గొన్నారు.



ఉచిత మెగా డ్రైవింగ్ లైసెన్స్ క్యాంపు మేళ

నవతెలంగాణ-జోగిపేట

అందోల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత మెగా డ్రైవింగ్ లైసెన్స్ మేళాను నిర్వహించారు. ఎటువంటి ఫీజు లేకుండ యువతకు డ్రైవింగ్ లైసెన్స్‌లు అందించేందుకు మేళాను ఏర్పాటు చేశారు. కార్యాలయంలో చంద్రమౌళి, అనిల్ రాజ్ లు దరఖాస్తులు తీసుకుంటున్నారు. ఈనెల 30 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దరఖాస్తుదారులు భారీ ఎత్తున ధరఖాస్తు చేసుకోవడానికి వస్తున్నారు.



నూతన గృహ ప్రవేశ వేడుకలో పాల్గొన్న మఠం బిక్షపతి

నవతెలంగాణ-పుల్కల్

పుల్కల్ ఉమ్మడి మండల పరిధిలోని శివంపేట గ్రామానికి చెందిన మండల కో-ఆప్షన్ సభ్యుడు అలీం సోదరుడి నూతన గృహప్రవేశం వేడుక శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మెన్ మఠం బిక్షపతి ప్రత్యేకంగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పార్టీ కార్యకర్తలు ప్రతీ ఒక్కరూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు రకాల సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని.. ఆర్థికంగా, రాజకీయంగా ముందుకు పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉల్కల్ ఎంపీటీసీ శ్రీనివాస్ చారి, బీఆర్ఎస్ నాయకులు సుభాష్ చందర్, ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు



బిక్షపతిని కలిసిన జోగిపేట బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-జోగిపేట

తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మెన్‌గా ఎన్నికైన మఠం బిక్షపతిని జోగిపేట బీఆర్ఎస్ నాయకులు బీర్ల శంకర్, ఎర్రగోళ్ల మహేష్ యాదవ్, ఉస నాగరాజు, కె.ఆర్. ప్రభు లు కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం సంగారెడ్డిలోని ఆయన నివాసానికి వెళ్లి శాలువాతో ఘనంగా సన్మానించారు.



రూ.2,50,000 ఎల్వోసీ అందజేత

నవతెలంగాణ-నారాయణఖేడ్

హైదరబాద్ లోని నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న

సిర్గాపూర్ మండలంలోని ఖాజాపూర్ గ్రామానికి చెందిన మల్లు గొండ కుమారుడు లక్ష్మ గొండ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతడికి అత్యవసర చికిత్స ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.2,50,000 ఎల్వోసీని మంజూరైంది. సంబంధిత ఎల్వోసీ పత్రాలను ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి తనయుడు యువ నాయకులు మహారెడ్డి రోషన్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు హన్మండ్లు తదితరులు పాల్గొన్నారు.



ఉత్తమ ప్రధానోపాధ్యాయుడికి సన్మానం

నవతెలంగాణ-మునిపల్లి

ఇటీవల నిర్వహించిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఉత్తమ ప్రధానోపాధ్యాయుడిగా ఎంపికైన మునిపల్లి మండలం గోపులారంకలన్ ప్రధానోపాధ్యాయులు, మండల నోడల్ అధికారి కృష్ణయ్యను మండల వనరుల కేంద్రం ఆధ్వ ర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి దశరథ్ మండల వనరుల కేంద్రం సిబ్బంది నరేష్, సుజాత, శ్రావణి మంజుల, విఠల్, మాణయ్య,జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు



విగ్రహ ప్రతిష్టాపనోత్సవంలో విగ్రాం రామా గౌడ్ పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ సభ్యులు

నవతెలగాణ-మనూర్

నాగిల్‌గిద్ద మండల పరిధిలోని ఇరాక్‌పల్లి గ్రామంలో శుక్రవారం జరిగిన మహాదేవుడి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ మాజీ డైరక్టర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, విగ్రాం రామా గౌడ్ పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మెన్, విగ్రాం శ్రీనివాస్ గౌడ్ ట్రస్ట్ సభ్యులు హాజరై మహాదేవున్ని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో అంజ గౌడ్, శంకర్ గౌడ్, నర్వ మాణిక్యం ముదిరాజ్, భీమ్ సేన, సంజీవ్‌రెడ్డి, బసప్ప, గౌతమ్, రాజు పటేల్, కంట్లప్ప, మధప్ప, క్రిష్ణగౌడ్, సిద్దు, శివరాజ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు గొర్రెలు పంపిణీ

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డిలోని మహబూబ్‌సాగర్ చెరువు ఆవరణంలో పట్టణానికి చెందిన 6 మంది లబ్ధిదారులకు రెండో విడతలో భాగంగా తెలంగాణ హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ చింతా ప్రభాకర్ చేతులు మీదగా గొర్రెలను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. గొల్ల కురుమల ఆర్థికాభివృద్ధి కోసం తెలం గాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ పథకాన్ని చేపట్టిం దన్నారు. సబ్బండ వర్గాల అభ్యున్నతికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. 15 కుల వృత్తులకు ప్రభుత్వం లక్ష రూపాయల సాయాన్ని అందిస్తున్నట్టు చెప్పారు. కాబట్టి ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను సద్వినియోగం చేసు కుని ఆర్థికంగా ఎదగాలన్నారు. అంతకుముందు లబ్ధిదా రులు ఆయన్ను శాలువాతో సన్మానించారు. హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బొంగుల విజయలక్ష్మి రవి, సీడీసీ చైర్మెన్ బుచ్చిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభుగౌడ్, గ్రంథాలయ చైర్మెన్ నరహరిరెడ్డి, వైస్ చైర్మెన్ లతా విజయేందర్ రెడ్డి, గొర్రె కాపరుల చైర్మెన్ ప్రదీప్ కుమార్, కౌన్సిలర్స్ ఉమా మహేశ్వరి, విష్ణు, మల్లేశం, డైరెక్టర్స్ డా.శ్రీహరి, వెంకటేశ్వర్లు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



నాలుగేండ్లలో గ్రామాభివృద్ధికి పదికోట్లపైనే ఖర్చు





నవతెలంగాణ-గుమ్మడిదల

మండల కేంద్రమైన గుమ్మడిదల గ్రామాన్ని గత నాలుగేండ్ల కాలంలో రూ.10,85,97,158ల కేంద్ర, రాష్ట్ర, సీఎస్ఆర్ నిధులతో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మండల ప్రజా ప్రతిని ధులు, అధికారుల, ప్రజల సహకా రంతోఅన్ని విధాలుగా అభివృద్ధి చేసుకున్నామని సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జెడ్పీటీసీ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. గుమ్మడిదల గ్రామానికి కేంద్ర, రాష్ట్ర, వివిధ పరిశ్రమల సీఎస్ఆర్ నిధులతో అండర్‌గ్రౌండ్ మురికి కాలువలు, వివిధ కుల సంఘాల భవనాలు, సీసీ రోడ్లు, ప్రభుత్వ భవనాలు నిర్మించామన్నారు. గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడానికి సహకరించిన ఎమ్మెల్యే, వివిధ పారిశ్రామికవేత్తలకు, గ్రామ పాలకవర్గానికి మండల ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మరుమూల ప్రాంతాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకువచ్చారని.. వారి ధృడ సంకల్పంతోనే నేడు గ్రామాలన్నీ అభివృద్ధి చెందాయన్నారు.



మన్నెగూడెం కాలనీలో సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన

గ్రామంలోని మన్నెగూడెం కాలనీతో పాటు మిగిలి పోయిన చిన్న చిన్న కాలనీల్లో రూ.10 లక్షల నిధులతో సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి, ఎంపీటీసీలు, పాలకవర్గం సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో సీసీరోడ్ల నిర్మాణ పనులకు జెడ్పీటీసీ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్ర మంలో ఉపసర్పంచ్ మొగులయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు షేక్ హుస్సేన్, రాష్ట్ర నాయకులు సద్ది విజయ భాస్కర్ రెడ్డి, చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, ఎం నరేందర్ రెడ్డి, నక్క వెంకటేష్ గౌడ్, గౌరీ శంకర్ గౌడ్, తుపాకుల రాజు, కొండల్ రెడ్డి, సంగం శేఖర్ గౌడ్, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, దోమడుగు సర్పంచ్ అభిశెట్టి రాజశేఖర్, సర్పంచ్ గడ్డం హనుమంత్ రెడ్డి, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాల రక్షక్ భవనంలో న్యాయ అవగాహనా సదస్సు



నవతెలంగాణ-సంగారెడ్డి

జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఉత్తర్వుల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మెన్ యస్. శశిధర్‌రెడ్డి సూచనలతో శుక్రవారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి జే.హనుమంతరావు, సంగారెడ్డి పట్టణంలోని బాల రక్షణ్ భవనం, న్యాయ అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి హనుమంతరావు మాట్లాడుతూ.. నేరం మోపబడిన బాలలను నేరస్తులుగా చూపొద్దని.. వారి హక్కులకు భంగం కలిగించొద్దన్నారు. పోలీస్ వారు వారితో సరైన పద్ధతిలో మెలగాలన్నారు. మోపబడిన నేరాల గురించి కలత చెందకుండా బాగా చదువుకోవాలని.. వాటిని అధిగమించి ఉన్నత స్థానాలకు వెళ్లాలని సూచించారు. ఈ సదస్సుకు జువెనైల్ జడ్జి శాలిని, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రజిత, లీగల్ కౌన్సిల్ దేవదాస్ నాయక్, న్యాయవాదులు, సిబ్బంది, పోలీసులు, బాలలు పాల్గొన్నారు.

యువత ఉపాధి మార్గాల వైపు అడుగులు వేయాలి



నవతెలంగాణ-జోగిపేట

నేటి యువత ఉపాధి మార్గాల వైపు అడుగులు వేయాలని జోగిపేట సీఐ నాగరాజు అన్నారు. జోగిపేటలోని కూరగాయల మార్కెట్ ఏరియాలో నూతనంగా ఏర్పాటు చేసిన అఖిల్ మిల్క్ డైరీ (జెర్సీ కంపెనీ)ని జోగిపేట ఎస్సై సామ్య నాయక్‌తో కలిసి సీఐ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. యువత ఉపాధి మార్గాలను ఎంచుకొని ఆర్థిక అభివృద్ధికిలోకి రావాలని ఆకాంక్షించారు. వ్యాపార రంగంలో కూడా చాలా రకాల వ్యాపారాలు ఉన్నాయని, అందులో మంచి వ్యాపారాలను ఎంచుకొని జీవన ఉపాధి పొందాలని సూచించారు. జెర్సీ పాల వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలన్నారు. అనంతరం వారిని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జెర్సీ కంపెనీ మియాపూర్ డివిజనల్ సేల్స్ హెడ్ శ్రీకాంత్ కొరివి, ఏరియా సేల్స్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సేల్స్ ఇంచార్జ్ చైతన్య రెడ్డి, జోగిపేట జెర్సీ కేంద్రం ప్రొప్రైటర్ ప్యాలాల రాము, బీఆర్ఎస్ నాయకుడు బీర్ల శంకర్, లక్ష్మణ్, దుర్గేష్, మల్లేష్, సంతోష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ కార్యకర్తలకు రక్తదాన సర్టిఫికెట్స్ అందజేత



నవతెలంగాణ-సంగారెడ్డి

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) ఆధ్వర్యంలో ఇటీవలే రక్తదానం చేసిన వారికి జిల్లా జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ అనిల్ కుమార్ చేతుల మీదుగా రక్తదానం సర్టిఫికేట్స్‌ను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన కేవీపీఎస్ కార్యకర్తలను డాక్టర్ అనిల్ కుమార్ అభినందించారు. రక్తదానం చేసేవారిని ప్రోత్సాహించాలన్నారు. అనంతరం కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ మాట్లాడుతూ.. రక్తదానం సామాజిక బాధ్యతగా అందరూ గుర్తించాలన్నారు. నిత్యం ఎంతోమంది ప్రమాదాల బారిన పడి రక్తం దొరక్క ఇబ్బందులు పడుతున్నారన్నారు. చిన్న పిల్లలు తలసేమియా వ్యాధితో బాధపడుతున్నారని.. అలాంటి వారందరికీ మనవిచ్చే రక్తం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అవగాహన పెంచుకొని యువత ముందుకు వచ్చి రక్తం ఇవ్వాలన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాల్లో కేవీపీఎస్ ముందుం టుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ రవి, రక్తనిధి ఇంచార్జ్ రాజు, కెవిపియస్ జిల్లా అధ్యక్షులు అశోక్ నాయకులు మల్లేశం, ప్రభాకర్, రాంచేందర్, అనిల్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎన్. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

'జాతి నిర్మాణంలో రాక్ ఇంజనీరింగ్ పాత్ర'పై చర్చాగోష్ఠి

నవతెలంగాణ-పటాన్‌చెరు

జాతి నిర్మాణంలో రాక్ ఇంజనీరింగ్ పాత్ర అనే అంశంపై ఈనెల 18న గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ,హైదరాబాద్‌లో చర్చాగోష్ఠిని ఏర్పాటు చేస్తున్నారు. ఆత్మనిర్భర్ భారత్ అభియాన్లో భాగంగా, భారత గనుల మంత్రిత్వ శాఖ పర్యవేక్షణలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రాక్ మెకానిక్స్ (ఎన్ఐఆర్ఎం) సౌజన్యంతో దీనిని నిర్వహిస్తున్నట్టు ప్రొఫెసర్ టి.మాధవి శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. హైబ్రిడ్ విధానంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో మనదేశంలోని 20 కి పైగా సంస్థల నుంచి విద్యార్థులు, అధ్యాపకులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారన్నారు. స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రితో పాటు ఎస్ఐఆర్ఎం డైరెక్టర్ డాక్టర్ హెచ్. ఎస్. వెంకటేష్, పలువురు శాస్త్రవేత్తలు ప్రధాన వక్తలుగా పాల్గొంటారన్నారు. వృత్తిజీవితంలో ఎదురయ్యే సవాళ్ళను గురించి అవగాహన కల్పించడంతో పాటు రాక్ ఇంజనీరింగ్ కు సంబంధించిన పరిశోధనల సైద్ధాంతిక, ఆచరణాత్మక అంశాలపై నిపుణులు ఉపన్యసిస్తారన్నారు. సొరంగాలు, భూగర్భ గుహలు, త్రవ్వకాల ప్రాజెక్టులు, అణు విద్యుత్ ప్రాజెక్టులు, జల విద్యుత్ ప్రాజెక్టులు మొదలైన వాటిలో అవలంబిస్తున్న కొత్త సాంకేతికతలకు సంబంధించిన కేస్ స్టడీలను ఈ కార్యక్రమంలో ప్రదర్శించనున్నట్టు డాక్టర్ మాధవి తెలిపారు. పెద్ద తవ్వకాల అనంతర ప్రభావాలను పర్యవేక్షించడంలో ఆధునిక పరికరాల పాత్రను కూడా వివరి స్తారన్నారు.సివిల్, మైనింగ్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రా నిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, అనుబంధ ఇంజనీరింగ్ విభా గాల విద్యార్థులకు ఈ చర్చాగోష్ఠి ఉపకరిస్తుందని ఆమె తెలి పారు. ఇతర వివరాల కోసం డాక్టర్ అరిజిత్ సాహా (7005640623)ని సంప్రదించాలని లేదా asaha@gitam.eduకు ఈ-మెయిల్ చేయాలని డాక్టర్ మాధవి సూచించారు.

చంద్రయాన్ 3కి.. ప్రతిభ విద్యానికేతన్ జేజేలు



నవతెలంగాణ-జిన్నారం

సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి శుక్రవారం ప్రతిష్టాత్మ కంగా భారతదేశం చేపట్టిన చంద్రయాన్ 3ని పురస్కరించుకొని మండల కేంద్రమైన జిన్నారంలో గల ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థులు పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు పాఠశాల ప్రిన్సిపల్ సార శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారతదేశ శాస్త్రవేత్తలకు జేజేలు పలుకుతూ అభినందనలు తెలిపారు. చంద్రయాన్ 3 మిషన్‌ను గుర్తు చేస్తూ అర్ధచంద్రారం వైఏయన్-3 ఆకారంలో కూర్చుని ప్రత్యేక ప్రదర్శన చేశారు. కరతాల ధ్వనులు చేస్తూ కృతజ్ఞతా పూర్వకమైన వందనాలు సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ శాస్త్రవేత్తలకు సమర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ శాస్త్రవేత్తలను, వారి సునిశితమైన దృక్పథాన్ని, విజయ సంకల్పాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి తమ తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు. భారతదేశాన్ని నేడు విజ్ఞాన రంగంలో ప్రపంచ దేశాలకు దిక్సూచిగా నిలిచిపోయే ప్రయోగాలను చేపడుతున్న శ్రీహరికోట సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ శాస్త్రవేత్తల కఠోరమైన పరిశ్రమే చంద్రయాన్ 3 ప్రయోగానికి ఒక నిదర్శనమన్నారు. పాఠశాలవిద్యార్థులు భారతదేశ శాస్త్ర వేత్తల బృందానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

రైలు ప్రమాదంలో జనాల ప్రాణాలు కాపాడిన వ్యక్తికి అస్వస్థత



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

ఫలక్‌నామా ఎక్స్‌ప్రెస్‌లో ఇటీవలే మంటల చెలరేగి ప్రమాదం జరిగిన విషయం విధితమే. అయితే బొల్లారం మున్సిపల్‌కు చెందిన రాజు అనే యువకుడు ప్రమాద సమయంలో అదే రైలులో ప్రయాణిస్తుండగా.. ముందుగా ప్రమాదాన్ని గుర్తించి చైన్ లాగి తోటి ప్రయాణికులను అప్రమత్తం చేశాడు. ఈ సమయంలో ఆ ప్రమాదం వల్ల వచ్చిన పొగ గాలిని పీల్చుకుని అస్వస్థతకు గురవ్వగా.. దగ్గర్లోని హాస్పిటల్‌లో చికిత్స అందించి రైల్వే సిబ్బంది ఇంటికి పంపించారు. అయితే గత మంగళవారం ఉదయం రాజు మళ్లీ తీవ్ర అస్వస్థత గురయ్యాడు. వాంతులు, విరోచనాలు చేసుకో వడంతో చికిత్స కోసం అతని కుటుంబ సభ్యులు మలారెడ్డి ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న టీఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు గురువారం సాయంత్రం ఆసుపత్రికెళ్లి రాజుని పరామర్శించారు. చికిత్స కోసం రూ.5000 ఆర్థిక సాయం చేశారు. అలాగే ఇంకేమైనా సాయం కావాలంటే తమను సంప్రదించాలని బాధితుడి కుటుంబ సభ్యులకు తెలిపారు. కాగా రాజుకి ఎవరైనా సాయం చేయాలనుకుంటే 9515185903 నెంబర్‌కి జీపే / ఫోన్‌పే చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు టీ.రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరసింహ రెడ్డి, సభ్యులు జీ. రాఘవేంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దళిత జర్నలిస్ట్ ఫోరం జిల్లా అధ్యక్షులుగా యాదగిరి

నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ రాష్ట్ర దళిత జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కాశపోగు జాన్ ఆదేశాలతో ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు అక్కరపు రత్నకుమార్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా దళిత జర్నలిస్టు ఫోరం అధ్యక్షులుగా తలారి యాదగిరిని, జిల్లా సెక్రటరీగా చంటి శ్రీహరినిని ఏకగ్రీవంగా నియమించారు. ఈ సందర్భంగా జిల్లా యాదగిరి, శ్రీహరి మాట్లాడుతూ.. తమపై నమ్మకం ఉంచి నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులకు, ఉపాధ్యక్షులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా.. దళిత జర్నలిస్టుల హక్కుల కొరకు పోరాడుతామన్నారు.

మోకాళ్లపై కూర్చొని నిరసన

- 9వ రోజుకు పంచాయతీ కార్మికుల సమ్మె



నవతెలంగాణ-కొండాపూర్

సమస్యల పరిష్కారానికి గ్రామ పంచాయతీ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా గత 9రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నారు.ప్రభుత్వం స్పందించేంత వరకు సమ్మెను విరమించబోమని కార్మికులు స్పష్టం చేస్తున్నారు.

కొండాపూర్ మండల కేంద్రంలో చేపట్టిన సమ్మెల్లో భాగంగా శుక్రవారం మోకాళ్ళపై నిల్చొని నిరసన వ్యక్తం చేశ్వారు. ఈ సందర్భంగా సీఐటీయూ కొండాపూర్ మండల కన్వీనర్ ఎస్.బాబురావు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా గత తొమ్మిది రోజులుగా పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్నా.. ప్రభుత్వానికి పట్టదా? అని ప్రశ్నించారు. పంచాయతీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే గౌరవ వేతనం కాకుండా.. కనీస వేతనం రూ.19,000 ఇవ్వాలన్నారు. అలాగే జీవో నెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు రూ.15000, పంపు ఆపరేటర్లు, ఎలక్ట్రిషన్లు, డ్రైవర్లు, కారోబార్, బిల్ కలెక్టర్లకు రూ.19500 బేసిక్ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో మరణించిన పంచాయతీ కార్మికుల కుటుంబాలకు 10 లక్షల నష్టపరిహారం చెల్లించాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని పంచాయతీ కార్మికుల జేఏసీ రాష్ట్ర నాయకులతో చర్చలు జరిపి సమ్మెను విరివింప చేయాలని కోరారు. లేనిపక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూని యన్ కొండాపూర్ మండల అధ్యక్షులు వెంకయ్య, ఉపాధ్యక్షులు సంజీవులు, రాజు, శీను, సహాయ కార్యదర్శిలు భాస్కర్, అనంతయ్య, విజేందర్, పంచాయతీ కార్మికుల సుశీల, శేఖర్, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కూల్‌బ్యాగ్స్, స్టడీ మెటిరీయల్ పంపిణీ



నవతెలంగాణ-హత్నూర

పార్కర్ హనీ ఫీన్ ఇండియా వారి సహకారంతో మెడ్వాన్ స్వచ్ఛంద సంస్థ బృందం వారు మండలంలోని కోనంపేట గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, బుక్స్, స్టడీ మెటీరియల్‌ను శుక్రవా రం అందజేశారు. అనంతరం మెడ్వాన్ డైరెక్టర్ హెచ్.మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. గ్రామంలోని విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదువుకోని తల్లిదండ్రులకు గ్రామ పాఠశాలకు మంచి పేరు సాధించాలని కోరారు. మధుసూదన్ రెడ్డి, వారి బృందానికి గ్రామ సర్పంచ్ శివరెడ్డి, ఎస్ఎంసి చైర్మెన్ బిక్షపతి, ప్రధానోపాధ్యాయులు నాగంత్నం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం పాఠశాల ఆవరణలో చెట్లను నాటారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ధనలక్ష్మి, వార్డు సభ్యులు స్వప్న, పార్కర్ కోఆర్డినేటర్ హఫీజ్, చైల్డ్ లైన్ టీం సభ్యులు ఆమదయ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పాఠశాలల ప్రవేశాలకు జిల్లా స్థాయి ఎంపికలు



నవ తెలంగాణ-మెదక్ టౌన్
జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో క్రీడా పాఠశాలల్లో 4, 5వ తరగతిలో ప్రవేశాల కోసం శుక్రవారం ఇందిరాగాంధీ అవుట్డోర్ స్టేడియం నందు జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి 150 మంది విద్యార్థిని, విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరిగింది. క్రీడా పోటీలను జిల్లా యువజన క్రీడల అధికారి నాగరాజు ప్రారంభించారు. రాష్ట్రస్థాయి పోటీలు ఈనెల 25, 26 తేదీల్లో హకీంపేట క్రీడా పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిలు శ్రీధర్ రెడ్డి, చంద్రమోహన్, దేవేందర్ రెడ్డి, మహిపాల్, రవి, మధు, రాజేందర్, సత్యనారాయణ, వినోద్, హరీష్, శంకర్, రూపేందర్, కిరణ్, ప్రదీప్, ప్రభాకర్, మనోహర్ లు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు అండ


జెడ్పీ చైర్పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)
ఆర్థికంగా ఇబ్బందులు పడే ప్రతి నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ అండగా ఉంటుందని జెడ్పీ చైర్పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జడ్పీ క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ కింద ఆరుగురు లబ్దిదారులకు మంజూరైన 1,86 వేల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ కార్పోరేట్ ఆసుపత్రులలో వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడే వారెవరైనా సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్ పార్టీకి అండగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండి నరేందర్‌గౌడ్, స్వామిగౌడ్, రవి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

18న మెదక్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహావిష్కరణ

పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు మ్యాకల జయరాములు




నవతెలంగాణ-పాపన్నపేట : మెదక్ జిల్లా కేంద్రంలో ఈనెల18న ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ కార్యక్రమానికి మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన పద్మశాలీలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మెదక్ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు మ్యాకల జయరాములు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన పాపన్నపేట చేనేత సహకార సంఘం భవనం వద్ద కార్యక్రమానికి సంభందించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని పద్మ శాలీలంతా ఐక్యమత్యంతో ఉండి రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్లందేశి శ్రీనివాస్, మెదక్ జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు మెట్టు గంగారాం, చేనేత సహకార సంఘం ఉపాధ్యక్షులు పడిగే కృష్ణ,సంయుక్త కార్యదర్శి నాగేష్,నాయకులు పోల శ్రీనివాస్, కల్లేటి యుగెందర్,తూర్పు రమేష్,బద్దపురం సంగమేశ్వర్,బీకొండ సంపత్ పాల్గొన్నారు.



నవతెలంగాణ- నిజాంపేట : ఈనెల 18న మెదక్ పట్టణంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పద్మశాలి జిల్లా అధ్యక్షులు జయ రాములు, బీసీ సంఘం అధ్యక్షులు మెట్టు గంగారం అన్నారు. ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలో శుక్రవారం పద్మశాలి సంఘ సభ్యులకు విగ్రహ ఆవిష్కరణ కరపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఆవిష్కరణ ఈనెల 18న మెదక్ పట్టణంలో నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, జెడ్పి చైర్ పర్సన్ హేమలత శేఖర్ గౌడ్, హాజరవుతున్నారన్నారు.ఈ కార్యక్రమానికి బీసీలందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ సభ్యులు చల్మెటి నాగరాజు, వెంకటేశం,గుండు శ్రీకాంత్,రాజు, కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

ఉపాదిహామీ పనులతో ఉపాదిని పొందాలి

రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రసిడెంట్ చిట్కుల్ మహిపాల్‌రెడ్డి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)
గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు వలసల నివారణ కోసం ప్రభుత్వం గ్రామంలోనే ఉపాదిహామీ పనులతో ఉపాధిని కల్పిస్తుందని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రసిడెంట్ చిట్కుల్ మహిపాల్‌రెడ్డి సూచించారు. శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉపాది హామీ పనులపై సామాజిక తనిఖీలో భాగంగా గ్రామ సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన పనులపై జరిగిన తనిఖీలపై గ్రామ సభలో చదవి వినిపించారు. ఈ సందర్భంగా ప్రజలంతా ఉపాదిని పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ వెంకటరెడ్డి, వార్డు సభ్యులు రాంరెడ్డి, ఫ్యాక్స్ డైరెక్టర్ జావీద్‌పాషా, ఏపీవో ఆదినారాయణలతో పాటు మహిళలు, ఉపాది కూలీలు, నాయకులు, అదిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే జడ్పీ చైర్పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ దత్తత గ్రామం గౌతోజిగూడలో ఉపాదిహామీ పలనులపై సర్పంచ్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సభలో ఆడిటర్ మహెందర్ రికార్డులను పరిశీలించి ఫీల్డ్ విజిట్ చేశారు. అనంతరం జరిగిన గ్రామ సభలో పనులపై చదివి వినిపించి రాకర్డులు సక్రమంగా ఉన్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు పంచమి రేణుకుమార్, కార్యదర్శి నందిని, ఆడిటర్ స్వాతి, వార్డు సభ్యులు , ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేష్, సీనియర్ మేట్ నాగమణిలతో పాటు గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.


16న అర్చక ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-పాపన్నపేట : ఉమ్మడి మెదక్ జిల్లా ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆత్మీయ సమ్మేళనం ఈ నెల 16 తేది ఆదివారం గజ్వేల్‌లోని శ్రీ అయ్యప్ప దేవాలయంలో నిర్వహించనున్నట్లు జిల్లా అర్చక సంఘం సహాయ కార్యదర్శి మడుపతి ప్రభులింగం తెలిపారు. రాష్ట్రంలో నూతనంగా రెండు వేల దేవాలయాలను ధూప దీప నైవేద్య పథకంలో చేర్చడంతో పాటు అర్చకులకు నెలకు పది వేల వేతనం చేసినందుకు ఈ సభ ద్వార సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథిగా మంత్రి హరీష్ రావు హాజరవుతున్నారన్నారు. రాష్ట్ర స్థాయి అర్చక ప్రతినిధులు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని ధూప దీప నైవేద్య అర్చకులు ఈ సమావేశానికి హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

నవతెలంగాణ-రామాయంపేట : రామాయంపేట మహంకాళి దేవస్థానం పాలకవర్గం డైరెక్టర్‌లుగా నియమించినందుకు ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డికి డైరెక్టర్‌లు బసన్నపల్లి రాజు యాదవ్, ఎర్రం ఆంజనేయులు, మర్కు దత్తు సాగర్, చింతల రాములు, కొత్త శ్రీనివాస్, టంకరి నాగమణిలు కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన తమను గుర్తించి, డైరెక్టర్‌లుగా నియమించినందుకు హర్షం వ్యక్తం చేశారు. మహంకాళి ఆలయ అభివృద్ధి కోసం తమ వంతుగా కృషి చేస్తామన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ-నిజాంపేట
నిజాంపేట మండలం తిప్పనగుల్ల గ్రామపంచాయతీ పరిధిలోని శౌకత్ పల్లి వడ్డెరి కాలనీలో అంతర్గత రోడ్డు బాగోలేనందున శుక్రవారం ఎమ్మెల్సీ నిధుల్లో భాగంగా ఐదు లక్షల వ్యయంతో సీసీ రోడ్ పనులను జడ్పిటిసి పంజా విజయ్ కుమార్, గ్రామ సర్పంచ్ చంద్ర వర్ధిని ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ.. శౌకత్ పల్లి గ్రామంలో అభివృద్ధి కొరకై నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్సీ షేర్ సుభాష్ రెడ్డినీ అడగగా వెంటనే స్పందించి గ్రామానికి రూ.5 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అడగగానే గ్రామానికి నిధులు కేటాయించిన ఎమ్మెల్సీ షేర్ సుభాష్ రెడ్డికి గ్రామ ప్రజల తరపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాజిరెడ్డి,వార్డు సభ్యురాలు మంజుల, బిఆర్ఎస్ నాయకులు ధర్మా నాగరాజు,యాదగిరి,జాల పోచయ్య,జీపి స్వామి, భరత్, సూరా రాములు,ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులుగరుగుల శ్రీనివాస్, రాక్ ఇన్ఫో టెక్ అనిరుద్ రెడ్డి పాల్గొన్నారు.

కత్తెర పురుగుపై తగు జాగ్రత్తలు తీసుకోవాలి



నవతెలంగాణ- చేగుంట
వర్షాకాలం మొక్కజొన్న పంటల్లో రైతులు మెలకువలు వహించాలని రామాయంపేట ఏడిఏ వసంత సుగుణ అన్నారు. చేగుంట మండలంలోని బోనాల కొండాపూర్ గ్రామంలో శుక్రవారం మొక్కజొన్న పంటలను రామాయంపేట ఏడీఏ వసంత సుగుణ సందర్శించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ మొక్క జొన్న పంటలో కత్తెర పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటుందని, రైతులు మొక్కజొన్న పంటలపై జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. దీని నివారణకు ఇమమెక్టిన్ బెంజొయేట్ 60 మి. లీ. ఎకరానికి పిచికారి చేసుకోవాలి అని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ప్రవీణ్, రైతులు యాదయ్య, నర్సింలు, యాదవ్వ తదితరులు పాల్గొన్నారు.

ఇండ్లను కూల్చడం దురదృష్టకరం

- కూల్చేసిన ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి అందజేస్తాం
- ప్రజలకు సేవచేయడంలో పోటీ పడాలి
- రాజకీయాల కోసం కాదు
- ఎఫ్‌డీసీ చైర్మెన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి





నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)
అక్రమ నిర్మాణలపై అధికారులు దాడులు చేసి కూల్చేయడం చాలా దురదృష్టకరమని ఇండ్లు కూల్చేసిన ప్రతి ఒక్కరికి తక్షన సాయంతో పాటు గృహలక్ష్మి పథకం ద్వార మూడు లక్షల రూపాయలు ఇప్పించి ఆదుకుంటామని రాష్ట్ర అటవీ అభివృద్ది కార్పోరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి సూచించారు. శుక్రవారం మండలంలోని కాళ్ళాకల్‌లో బుదవారం జరిగిన ఇండ్ల కూల్చేవేతతో ఇబ్బందులు పడుతున్న బాధితులను ఓదార్చి వారికి భరోసా ఇచ్చేందుకు ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా బాధితులకు తక్షణ సాయం కింద డబ్బులను ఇస్తామని అలాగే గృహలక్ష్మి ద్వార ఆదుకుంటామని వారికి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలో కూల్చేసిన ఇండ్లను ఆయన గ్రామ సర్పంచ్ నత్తి మల్లేష్‌ముదిరాజ్, నాయకులు పురం రవి ముదిరాజ్, మండల పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వర్‌ముదిరాజ్‌లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని వారే ఇచ్చిన ఫిర్యాదులపై దాడులు జరిగాయని, కానీ ఎవరు దురుద్దేశ్యంతో చేసింది కాదని ప్రజలు గుర్తించాలని సూచించారు. రాజకీయ లబ్ది కోసం కాకుండా ప్రజల కోసం ఉద్యమించాలని కేవలం రాజకీయ లబ్ది కోసం ఇతర పార్టీల నాయకులు మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. గత కాంగ్రెస్ పాలనలో సెజ్ పేరిట భూములు తీసుకుని రైతులకు కనీసం ఇండ్ల స్థాలాలను కూడా ఇవ్వలేదని మంత్రి హరీష్‌రావ్ చొరవతో రైతులకు ఇంటి స్థలాలను అందించినట్టు తెలిపారు. ఇండ్లు కూలిన వారితో పాటు గ్రామానికి యాభై గృహలక్ష్మి ద్వారా ఇండ్లను మంజూరు చేయిస్తామని తెలిపారు. ప్రజలకు మేలు చేయడంలో పోటీపడాలని రాజకీయ కోసం కాదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాలలో త్రాగు, సాగు నీరు అందిస్తున్నామని, రైతు సంక్షేమ పథకాలతో రైతులకు అండగా ఉంటున్నట్టు తెలిపారు. తాము చేసేది రాజకీ లబ్ది కాదని పేదవారికి సేవచేదం కోసం పనిచేయాలని సూచించారు. రాజకీయ లబ్ది కోసం గ్రామ ప్రజల మధ్య ఎప్పడు కలిసి ఉండే వారి మధ్య కల్మషాలను పెంచవద్దని అభివృద్ధిలో పాటుపడదామని ప్రజలకు సేవ చేసద్దామని కాంగ్రెస్ పార్టీ నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బాషబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్, రాహుల్‌రెడ్డి, మండల వైస్ ఎంపీపీ యంజాల విఠల్‌రెడ్డి, పంజా భిక్షపతితో పాటు గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తక్షణ సాయం అవసరంలేదు

- మాకు ఇంటిని నిర్మించి ఇవ్వాలి
- ఇండ్లు కూలిన తరువాత ఎందుకు వచ్చావు
- వంటేరును నిలదీసిన బాధితులు



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)
ఇండ్లు కూల్చేసిన తరువాత ఎందుకు వచ్చావని ఐదు, పదివేల తక్షణ సాయం మాకవసరం లేదని తమకు తిరగి ఇండ్లు కట్టించి తమకు న్యాయం చేయాలని వంటేరు ప్రతాప్‌రెడ్డిని బాధితులు నిలదీశారు. శుక్రవారం గ్రామానికి వచ్చి కూల్చేసిన ఇండ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఇండ్లు కూలిన బాధితులకు తక్షణ సాయం ఐదు వేల పరిహారం ఇస్తామని అలాగే గృహలక్ష్మి పథకం ద్వార ఇంటిని మంజూరు చేసి ఆదుకుంటామని వారికి భరోసా ఇచ్చారు. దాంతో బాధితులు మాకెం సాయం అవసరం లేదని మాకు కూలిన ఇంటిని నిర్మించి తమకు న్యాయం చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీకి చెందిన వీరబోయిన గోపాల్‌తో పాటు మరి కొంత మంది నాయకులు వచ్చి బాధితులకు కనీసం సమాచారం లేకుండా ఎలా కూలుస్తారని, మీకు తెలియకుండా జరిగిందా అంటూ, వెంటనే బాధితులకు న్యాయం చేయా లన్నారు. అందులో నుంచి మరొకరు కాంగ్రెస్ పార్టీ నుంచి ఏం ఒరిగిం దని అకారణంగా గొడవలు సృష్టిస్తున్నారని అనడంతో ఇరు వర్గాల మధ్య గొడవ జరిగి, ఒకరినొకరు తోసుకున్నారు. షర్టును పట్టుకుని లాగడంతో పెద్ద ఎత్తున గొడవకు దారితీసింది. అంతలోనే మనోహరాబాద్ ఎస్ఐ సందీప్‌రెడ్డి సిబ్బందితో వచ్చి ఇరువర్గాలను సముదాయించి కాంగ్రెస్ వారిని అక్కడి నుంచి పంపించేశారు.

పారిశుధ్య కార్మికుల వంటావార్పు





నవతెలంగాణ- కొల్చారం
తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మె బాట పట్టిన పంచాయతీ పారిశుధ్య కార్మికులు శుక్రవారం మండల కేంద్రమైన కొల్చారంలో వంటావార్పు చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ్మె ప్రారంభించి 9 రోజులు కావస్తున్న ప్రభుత్వం స్పందించక పోవడం దురదృష్టకరమన్నారు. పనికి తగ్గ వేతనం ఇవ్వాలని కోరుతున్నామన్నారు. అలాగే తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పెరిగిన నిత్యవసర ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - నిజాంపేట
నిజాంపేట మండల కేంద్రంలో గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికుల నిరవధిక సమ్మె తొమ్మిదవ రోజు కొనసాగింది. ఈ సమ్మెలో సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షురాలు బాలమణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తొమ్మిది రోజుల నుంచి గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులు సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. ప్రతినిత్యం ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామ పరిశుభ్రతలో ముందుండి చెత్త చెదారాన్ని సేకరిస్తున్నారన్నారు. కరోనా సమయంలో ప్రజలకు వారి ప్రాణాలను తెగించైనా సేవలందించారన్నారు. సర్పంచులు కార్యదర్శుల సమస్యలపై సమ్మెలు చేపట్టొచ్చు కానీ పారిశుద్ధ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు సమ్మె చేపట్టొద్దా అని. సర్పంచులకు కార్యదర్శులకు ప్రశ్నించారు. గ్రామాలలో పారిశుద్ధ కార్మికులను పనిచేయాలని సర్పంచులు కార్యదర్శులు వేధించినట్లయితే వారి ఇండ్ల ముందటనే వంట వార్పు కార్యక్రమం చేస్తామని సీఐటీయూ పక్షాన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులు ప్రవీణ్, మల్లేశం, బత్తుల రాములు, ఇందిరా, కుమార్,ఏసు,మైసయ్య, కరోబార్ కొండల్ రెడ్డి పాల్గొన్నారు.

మీరు సహకరించక పోతే నేనే ట్రాక్టర్‌లో చెత్తను సేకరిస్తా

- సర్పంచ్ అశోక్





నవతెలంగాణ-నార్సింగి
పంచాయితీ కార్మికుల సమ్మె తొమ్మిది రోజులుగా జరుగుతున్న కారణంగా నార్సింగి పట్టణంలో ఎక్కడ చూసినా చెత్త దర్శనమిస్తుంది. పేరుకుపోయిన చెత్త వల్ల రోగాలు ప్రబలే అవకాశం ఉన్నందున, పట్టణ ప్రజలు భయపడుతున్న తరుణంలో శుక్రవారం గ్రామ సర్పంచ్, పంచాయితీ ఈ.ఓలు పెద్ద మల్లారెడ్డి నుంచి ప్రైవేట్ కార్మికులను పిలిపించి సఫాయి పని మొదలు పెట్టారు. ప్రైవేట్ లేబర్‌లు పని చేస్తుండగా పంచాయితీ కార్మికులు మొదట వారితో వాగ్వివాదానికి దిగారు. ఈ సందర్భంగా నార్సింగి సర్పంచ్ ఎర్రం అశోక్ గుప్తా వారితో మాట్లాడి సర్ది చెప్పారు. సర్పంచ్ మాట్లాడుతూ వర్షా కాలం కావడం వలన సాధారణంగా రోగాలు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉంటుందని, చెత్త పేరుకు పోవడం వలన చిన్న పిల్లలకు, ముసలి వాళ్లకు రోగాలు వచ్చే అవకాశం మరింతగా పెరుగుతుందన్నారు. తాను పంచాయితీ కార్మికులకు వ్యతిరేకం కాదని, వారి హక్కుల సాధన కోసం తన వంతు సాయం చేస్తానని, సమ్మె శిబిరం టెంటుకు అయ్యే ఖర్చును కూడా తాను భరిస్తానని కార్మికులతో చెప్పానన్నారు. అన్ని పంచాయితీలలో ప్రొద్దున రెండు గంటలు పని చేసి ఊరు శుభ్రం చేసి సమ్మెలో కూర్చుంటున్నారని, ఆదివారం జరిగిన వారపు సంతలో మిగిలిపోయిన కూరగాయల చెత్త వల్ల పరిస్థితి భయంకరంగా మారిందన్నారు. ఇళ్లలో కూడా చెత్త పేరుకు పోయిందని, తాను నార్సింగి పంచాయితీ కార్మికులను వేరే పంచాయితీ వారిలాగే పారిశుధ్య పనులు చేసి సమ్మె కొనసాగించాలని కోరినా వారు పట్టించుకోలేదన్నారు. కలెక్టర్ కార్యాలయం, డీ.పీ.ఓ, ఎం.పీ.ఓ లు ఫోన్ పై ఈ.ఓ కు అవసరమైతే బయటి నుంచి ప్రైవేట్ లేబర్ ఏర్పాటు చేసి సఫాయి పనులు చేయించాలని ఆదేశాలు ఇచ్చినందు వల్ల బయటి వారితో పరిశుభ్ర పనులు చేయిస్తున్నామన్నారు. సర్పంచ్ అశోక్ కార్మికులు సహకరించనందుకు తానే స్వయంగా ట్రాక్టర్ నడిపి చెత్తను సేకరిస్తానని చెప్పడంతో శాంతించిన పంచాయితీ కార్మికులు బయటి వారికి తిరిగి పంపించి వేయాలని, తామే పనులు చేస్తామని సీఐటీయూ మండల అధ్యక్షుడు నారాయణ సర్పంచ్‌ను కోరగా ఈ ఒక్కరోజు వారు వచ్చినందుకు అందరూ కలిసి పని చేసుకోండని చెప్పగా, నారాయణ సమ్మతం తెలిపి శనివారం నుంచి నార్సింగి పంచాయితీ కార్మికులే పారిశుధ్య పనులు చేసిన అనంతరం సమ్మెలో కూర్చుంటా మని చెప్పడంతో విషయం పరిష్కారమయ్యింది. గ్రామస్తులు ఎట్టకేలకు చెత్త తరలిస్తున్నందుకు సంతోషించారు.

పంచాయితీ కార్యాలయం ఎదుట కార్మికుల నిరసన



నవతెలంగాణ-నార్సింగి
నార్సింగి పట్టణంలో ప్రైవేట్ కార్మికులతో సఫాయి పనులు చేయించడం, పంచాయితీ కార్మికులు భయపడి వారితో పాటు పారిశుధ్య పనులు చేయడంపై శుక్రవారం మధ్యాహ్నం సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షురాలు గౌళికర్ బాలమని మండిపడ్డారు. వివిధ మండలాల పంచాయితీ కార్మికులతో పాటు నార్సింగి గ్రామ పంచాయితీ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. కార్మికులను బెదిరించి సఫాయి పనులు చేయించడం ఎంత వరకు సమంజసమని నార్సింగి ఈ.ఓ వెంకటేష్‌ను ప్రశ్నించారు. తమ సమస్యల పరిష్కారం చేయక పొతే సమ్మె చేయనున్నట్టుగా ముందుగా నోటీసులు ఇచ్చామని, సమస్యలు పరిష్కారం చేయకపోవడం వల్లనే కార్మికులు సమ్మె బాట పట్టారని, ఇప్పుడు బయటి వ్యక్తులతో పనులు చేయించడం, పంచాయితీ కార్మికులను బెదిరించి పనులు చేయించడం ఏంటని మండిపడ్డారు. పంచాయితీ సెక్రటరీల సమ్మెకు తాము కూడా మద్దతు ఇచ్చామని, సఫాయి కార్మికుల సమ్మెకు వారు కూడా సహకరించాలని కోరారు. ఈఓ వెంకటేష్ బాలమని ప్రశ్నలకు జవాబునిస్తూ తాను ఎవ్వరికీ వ్యతిరేకి కాదని, బయటి వ్యక్తులతో పనులు చేయించడం తన స్వంత నిర్ణయం కాదని, తాము అధికారుల ఆదేశాల మేరకే పనులు చేయించానని, తాను తన విధులు నిర్వర్తించానని, ఎలాంటి బెదిరింపులకు పాల్పడలేదని, పారిశుధ్య పనులు సర్పంచ్, వార్డు సభ్యులతో కలిసి చేయించానని అన్నారు. సఫాయి కార్మికులకు గతంలో తన సహకారం అందించానని, మున్ముందు కూడా సహకరిస్తానని, సమస్యలపై నివేదికను ఇస్తే పై అధికారుల దృష్టికి తప్పకుండా తీసుకువెళతానన్నారు. అనంతరం బాలమని వివిధ మండలాల పంచాయితీ కార్మికులతో పాటు నార్సింగి పంచాయితీ ఈఓకు వినతిపత్రాన్ని సమర్పించారు.

పేదల నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వం

- ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం
- క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందాం
- ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో సదస్సు
- జూలై 20 ఛలో హైదరాబాద్
- ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్స్ నాయకులు



నవతెలంగాణ-మెదక్
పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కార్పొరేట్లకు లబ్ధి చేకూరేలా బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, దీనిని తిప్పి కొట్టేందుకు కార్మికులందరూ క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వంపై పోరాడాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బసవరాజు, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు యేసు రత్నం, జిల్లా నాయకులు నందంలు పిలుపునిచ్చారు. శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలోని కేవల్ కిషన్ భవనంలో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్స్ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పనిచేస్తుందని, అధికారంలోకి వచ్చే ముందు గొప్పలు చెప్పి వచ్చిన తర్వాత మరోలాగా పనిచేస్తుందన్నారు. అటు కార్మికులను ఇటు ప్రజల నడ్డి వీరిచేలా నిత్యావసర ధరలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ వంటి ధరలను రోజురోజుకు పెంచడం వల్ల పేద మధ్యతరగతి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చే విధంగా ఎన్నో ప్రయత్నాలు చేస్తుందని, ఇప్పటికే గ్రామాలలో పనులు జరగడంలేదని అన్నిటిని కూడా కార్పొరేట్ శక్తులకు అప్పచెప్పేలా చేస్తుందని టెలికాం, బొగ్గు గనులు, రైల్వేలు ఇతర వనరులన్నిటిని కార్పోరేట్ శక్తులకు అప్పజెప్పేలా చూస్తుందన తెలిపారు. ఇప్పటికే దేశంలో నిరుద్యోగం పెరిగిపోతుందన్నారు. ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి ఇప్పటివరకు చలనం లేకపోయిందని మండిపడ్డారు. దీనివలన నిరుద్యోగులు ఉపాధి లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఉపాధి లేక కొందరు నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకుంటున్నారని తెలిపారు. ఎన్నో త్యాగాలతో పోరాడి సాధించుకున్న 4 లేబర్ కోడ్లను రద్దు చేసేలా కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పేలా చేస్తుందని, అలాగే వేతనాలు పెంచకుండా పాత పద్ధతిలో ఉన్న 12 గంటల పనిని అమలు పరిచేలా చేస్తుందన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటుపరం చేయరాదని, పెట్రోల్ డీజిల్‌పై సెంట్రల్ ఎక్సైంజ్ డ్యూటీని తగ్గించాలని, బీడీ కార్మికుల వేతనాలను పెంచాలని, అంగన్వాడి, ఆశ, మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు పెంచుతూ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలనే డిమాండ్లతో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో సదస్సులు నిర్వహిస్తున్నామని జూలై 20న చలో హైదరాబాద్ సదస్సు నిర్వహించనున్నట్లు తెలియజేశారు.

స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్‌లో కొంగోడు ఎంపిక

- రాష్ట్ర లేదా జాతీయ అవార్డుకు అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలి
- జిల్లా కలెక్టర్ రాజర్షి షా



నవతెలంగాణ- కొల్చారం : స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్‌లో బాగంగా కొల్చారం మండలంలోని కొంగోడు గ్రామం ఆదర్శ గ్రామంగా రాష్ట్ర స్థాయికి ఎంపికైందని, రాష్ట్ర లేదా జాతీయ స్థాయి అవార్డు వచ్చే అవకాశం ఉందని అందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శుక్రవారం ఆయన జిల్లా అధికార యంత్రాంగంతో కలిసి కొంగోడు గ్రామాన్ని సందర్శించి క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. అనంతరం కలెక్టర్ రాజర్షి షా విలేకరులతో మాట్లాడారు. స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్‌లో బాగంగా ఎంపిక చేసిన కొంగోడు గ్రామంలో వ్యక్తిగత, కమ్యూనిటీ మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు, సీసీ రోడ్లు, బృహత్ పల్లె ప్రకృతి వనంలోని మొక్కలను పరిశీలించడం జరిగిందన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ ద్వారా జిల్లాలోని 469 గ్రామపంచాయతీల పారామీటర్లను జిల్లా వ్యాప్తంగా పరిశుభ్రంగా ఉంచేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేస్తున్నారని తెలిపారు. ఇందులో బాగంగానే కొంగోడు గ్రామం రాష్ట్రస్థాయిలో ఎంపికైనందున సర్పంచ్ మంజులను కలెక్టర్ అభినందించారు. త్వరలోనే మరో రాష్ట్ర స్థాయి బృందం వచ్చి క్షేత్రస్థాయి పరిశీలన చేస్తారని తెలిపారు. అలాగే స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్‌లో రాష్ట్ర స్థాయికి ఎన్నికైన గ్రామాలను అన్ని విధాలుగా తీర్చిదిద్దాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా, డీఈవో రాధాకిషన్, ఎంపీడీవో గణేష్ రెడ్డి, ఏపీవో మహిపాల్ రెడ్డి, ఎంపీవో కృష్ణ వేణి సిబ్బంది ఉన్నారు.

తాత్కాలిక ఆర్టీవో కార్యాలయం ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ- దుబ్బాక

దుబ్బాక నియోజకవర్గ వ్యాప్తంగా ఉచిత డ్రైవింగ్ లైసెన్సులు మంజూరు చేయించేందుకు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేపూరి శేఖర్ గౌడ్ తెలిపారు. దుబ్బాక పట్టణంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక శిబిరంలో 13,411 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి మండలంలో తాత్కాలిక ఆర్ టిఏ కార్యాలయాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఇందుకు సంబంధించి శుక్రవారం సిద్దిపేటలో జిల్లా రవాణా శాఖ అధికారి దుర్గాప్రసాద్‌ను కలిసి వినతి పత్రం అందజేసినట్లు శేఖర్ గౌడ్ తెలిపారు. మిరుదొడ్డి ఏఎంసి చైర్మన్ వల్లాల సత్యనారాయణ, బీఆర్ఎస్వీ నాయకులు చందు రెడ్డి, రఘువర్ధన్ గౌడ్, జగన్ గౌడ్, మర్యంటి నవీన్ పలువురున్నారు.

పీఎస్‌బీ లాభాలపై రైతులకు అవగాహన



నవతెలంగాణ-చేర్యాల

రైతులు తమ పంట పొలాల్లో ఫాస్పరస్ బ్యాక్టీరియా ఎరువు వాడటం వల్ల 25 నుంచి 30 శాతం వరకు రసాయని విలువైన భాస్వరానికి అయ్యే ఖర్చు తగ్గించవచ్చని చేర్యాల ఏడిఏ టీ. రాధిక తెలిపారు. చేర్యాల పట్టణ కేంద్రంలోని గడ్డి బీరయ్య పొలం వద్ద శుక్రవారం ఫాస్పరస్ బ్యాక్టీరియాపై రైతులకు ఆమె అవగాహన కల్పించారు. రైతులు తమ పంట పొలాల్లో పి ఎస్ బి వాడడం వల్ల కలిగే లాభాల గురించి వివరించారు. ఈ సందర్భంగా రాధిక మాట్లాడుతూ ఇది భూమిలో కరగని స్థితిలో ఉన్న భాస్వరాన్ని వివిధ ఆమ్లాలు ఉత్పత్తి చేసి కరిగించి మొక్కలకు అందేలా చేస్తాయన్నారు. ఈ జీవన ఎరువు అన్ని రకాల పంటల్లో వాడుకోవచ్చని, దీనివల్ల 10 నుంచి 20 శాతం వరకు దిగుబడి పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్యాల ఏఈఓ రవళి, రైతులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ, ఏఐఎస్‌బీ మండల నాయకుల సంఘీభావం



నవతెలంగాణ-కోహెడ

గ్రామపంచాయితి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ మండల నాయకుల ఆధ్వర్యంలో జీపీ కార్మికులకు సంఘీభావం తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమీపంలో గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య, బీఎస్పీ నియోజకవర్గ నాయకుడు రాజు, మండల అధ్యక్షుడు వేల్పుల మహేష్, ఏఐఎస్‌బీ నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో వేరువేరుగా సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వరాష్ట్రంలో ఉద్యోగులను రెగ్యూలర్ చేస్తామని ఇచ్చిన హామిని ప్రభుత్వం ఆదమరిచిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైన గ్రామపంచాయితి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బీజెపి, బీఎస్పీ నాయకులు కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు బస్వరాజు శంకర్, బీజెపి మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం, ఎంపీటీసీ బోయిని జయరాజు, మాజీ సర్పంచ్ శెట్టి సుధాకర్, ప్రధాన కార్యదర్శి, స్థానిక వార్డు సభ్యుడు వేల్పుల వెంకటస్వామి, బందెల బాలకిషన్,ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు చింతకింది శంకర్, ఉపాధ్యక్షుడు గూడ స్వామి, యూత్ అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ గౌడ్, సోషల్ మీడియా కో.ఆర్డినేటర్ మహ్మద్ అబ్దుల్ రఫీ, నంగునూరి శ్రీనివాస్, ఏఐఎస్‌బీ నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్‌గౌడ్, మండల కన్వీనర్ గడిపే సుజిత్ కుమార్, జీపీ సిబ్బంది మండల అధ్యక్షుడు మెట్టు వెంకటరెడ్డి, తలారి అనిల్, తదితరులు పాల్గొన్నారు.

పచ్చి రొట్టె సాగుతో భూసారం



నవతెలంగాణ-మద్దూరు

పచ్చి రొట్టె సాగుతూ భూసారం పెరుగుతుందని ఏవో బి .రామకృష్ణ అన్నారు. దూల్మిట్ట మండలంలోని బైరాన్‌పల్లి గ్రామంలో పచ్చి రొట్టె సాగు చేసిన పొలాలను పరిశీలించారు ఆయన మాట్లాడుతూ అధిక రసాయన ఎరువులు వాడటం వల్ల భూమిలో సారవంతం తగ్గుతుందని ఈ నేపథ్యంలో జీలుగా, జనుము విత్తనాలు సాగు చేయడం ద్వారా భూసారం పెరుగుతుందన్నారు. దీనితోపాటు అధిక దిగుబడులు కూడా వస్తాయన్నారు. ఇప్పటివరకు మండలంలో 235 ఎకరాల్లో జీలుగా సాగు చేశారు .ఈ జీలుగు పంట పెరిగాక పొలంలో కలియ దున్ని సాగు చేసే మంచి దిగుబడి సాధించవచ్చన్నారు. ఎరువుల ఖర్చు కూడా తగ్గించుకోవచ్చన్నారు. కావున రైతులందరూ జీలుగా పంట వేసుకొని అధిక దిగుబడులను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు అనూష, కల్పన రైతులు తదితరులు పాల్గొన్నారు

ట్రిపుల్ ఐటిలో సీటు సాధించిన విద్యార్థినికీ సన్మానం



నవతెలంగాణ-నంగునూరు

బాసర ట్రిపుల్ ఐటీ ఎంపికైన పేద విద్యార్థిని బానోతు శ్రావణినీ సిద్దిపేట రూరల్ సీఐ జానకి రాంరెడ్డి, ఎస్ఐ ఎల్.రాజు గౌడ్‌లు సన్మానించారు. నంగునూరు మండలం గట్లమల్యాల గ్రామ పరిధిలోని సీతారాం తండాకు చెందిన ఎస్టీ విద్యార్థినీ బానోతు శ్రావణి బాసర ట్రిపుల్ ఐటిలో సిటు సాధించింది. శుక్రవారం రాజగోపాల్ పేట పోలీస్ స్టేషన్‌లో శ్రావణిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి గ్రామానికి, తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కర్ణకంటి వేణు చారి, ఆకుబత్తిని రాము తదితరులు పాల్గొన్నారు..

నేడు,రేపు ఉచిత మెగా వైద్య శిబిరం

నవతెలంగాణ-దుబ్బాక

దీర్ఘకాలిక,అనారోగ్య కారణాలచే బాధపడుతున్న వారు ఈనెల 15 ,16 తేదీల్లో దుబ్బాక పట్టణ కేంద్రంలోని అమృత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో నిర్వహిస్తున్న 'ఉచిత మెగా వైద్య శిబిరాన్ని' సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రి వర్గాలు శుక్రవారం తెలిపారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడుతుందన్నారు. బీపీ, షుగర్, రక్త పరీక్షలు ఉచితంగా చేయబడుతాయని, దుబ్బాక మున్సిపల్‌తో పాటు మండల ప్రజలు ఈ మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

హాఫ్ మారథాన్‌పై అవగాహన



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి పరిధిలోని సురభి మెడికల్ కళాశాల సురభి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో శుక్రవారం 3 టౌన్ సిఐ భాను ప్రకాష్ ఆధ్వర్యంలో ఆగస్టు 6 హాఫ్ మారథాన్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మంత్రి హరీష్ రావు, సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఆగస్టు 6న సిద్దిపేట డిగ్రీ కళాశాల మైదానం నుంచి రంగనాయక సాగర్ ప్రాజెక్టు వరకు రన్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల మేడికోలు ఆన్లైన్లో రిజిస్టర్ చేసుకొని హాఫ్ మారథాన్ రన్‌లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లో అగ్ని ప్రమాదం



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లో శుక్రవారం తెల్లవారుజామున అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. అగ్ని ప్రమాదంలో మార్కెట్‌లోని సుమారు 6 కూరగాయల దుకాణాలు అగ్నికి ఆహుతయ్యాయి. అగ్ని ప్రమాదంలో దుకాణాలల్లో నిల్వఉంచిన కూరగాయలు, మార్కెట్‌లోని కరెంట్ వైర్లు, ఫ్యాన్లు పూర్తిగా దగ్ధం అయ్యాయి. అగ్ని ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. అగ్ని ప్రమాద ఘటన స్థలాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ మచ్చ విజిత వేణుగోపాల్ రెడ్డి పరిశీలించి, ప్రమాదానికి గల కారాణాలపై ఆరాతీశారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి















నవతెలంగాణ-మద్దూరు

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మద్దూరు జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో 9వ రోజు గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గ్రామపంచాయతీ కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటూ వారికి సరైన జీతభత్యాలు అందించకుండా మోసం చేస్తున్నారన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె చేపట్టినప్పుడల్లా సీఎం కేసీఆర్ వారికి జీతాలు పెంచుతామని ప్రకటించి మోసం చేయడం పరిపాటయిందన్నారు. అది నమ్మి గ్రామపంచాయతీ కార్మికులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం మానుకోవాలని కోరారు. గ్రామపంచాయతీ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా స్కేల్ అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బెక్కల్ సర్పంచ్ కూకట్ల బాలరాజు యాదవ్, చేర్యాల మున్సిపల్ కౌన్సిలర్ యాదగిరి, మాజీ సర్పంచ్ బొమ్మ గాని శివయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు బియ్య రమేష్, పుల్లూరి రాజు, బూరుగు శంకర్, బచ్చుల శ్రీనివాస్, గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ -గజ్వేల్

వ్యాధి వస్తే వైద్యులు రక్షిస్తారు కాని రోగం రాకుండా చూసి మనల్ని రక్షిస్తున్న వాళ్ల సఫాయి కార్మికులు కాబట్టి వారి న్యాయమైన డిమండ్లలను పరిష్కరించాలని డిబిఎఫ్ రాష్ట్రకార్యదర్శి దాసరి ఏగొండ స్వామి కోరారు. శుక్రవారం గజ్వేల్‌లో సఫాయి కార్మికులకు ఆయన సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనాను కట్టడి చేయడంలో ప్రముఖ పాత్ర వహించినది డాక్టర్లు, నర్సులు, పోలీసులు నిర్వహించిన పాత్ర ఒక ఎత్తయితే, పారిశుధ్య (సఫాయి) కార్మికులు నిర్వహించిన పాత్ర ఎవరు మర్చిపోలేనిదన్నారు. వారికి నెలకు రూ.19 వేల వేతనం అందించాలన్నారు. కార్మికులకు ప్రమాద, జీవిత బీమా అమలు చేయాలన్నారు. పారిశుధ్య కార్మికుల సేవలు అమోగమన్నారు. తెల్లారకముందే లేసి చీడ పీడను వదిలించి తిరిగి కడిగిన ముత్యంలా మనకు పరిసరాలను అందిస్తున్న సఫాయి కార్మికులకు తగిన ప్రతిఫలం దక్కుతున్నదా అనే కోణంలో అందరూ ఆలోచన చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో సఫాయి కార్మికులు యాదగిరి, చంద్రం, కిష్టయ్య, నర్సింలు, రాజు, శీను, నర్సవ్వ, చంద్రవ్వ, కిష్టవ్వ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట

గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో 9వ రోజు గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెకు ఎమ్మెల్యే మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామలల్లో ప్రజలు నిద్ర లేవకముందే గ్రామాన్ని పరిశుభ్రంగా ఊడ్చిన కార్మికుల వేతనాలు పెంచాలని కోరండలో తప్పేముందని ప్రశ్నించారు. ప్రభుత్వం ఎమ్మెల్యే జీతాలు రూ.1 లక్ష ఉంటే రూ. 2 లక్షలు పెంచుకున్నారు. మంత్రుల, సీఎం జీతాలు రూ.2లక్షలు ఉంటే రూ.4 లక్షలకు పెంచుకున్నారు. గ్రామాలలో ఉన్న సపాయి,వాటర్ మెన్,విద్యుత్ హెల్పర్ ఇలా వివిధ పనులు చేసే గ్రామ పంచాయతీ కార్మికులు రూ.9 వేల నుంచి రూ.19 వేలకు పెంచాలని కోరారు పంచాయతీ కార్మికులను పర్మినెంట్ కార్మికులుగా గుర్తించాలన్నారు. ప్రమాద వశాత్తు ఏమైనా జరిగితే రూ.10 లక్షల బీమా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఎలాంటి షరతులు లేకుండా మద్దతు తెలుపుతు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు, తుక్కాపూర్ సర్పంచ్ చిక్కుడు చంద్రం,ఉప సర్పంచ్ శ్రీకాం త్ రెడ్డి, నాయకుడు విభిషన్ రెడ్డి,స్వామి రెడ్డి, పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట

జిపి కార్మికులకు కనిసవేతనాలు అమలు చేయాలని బహుజన సమాజ్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి అనాజిపూర్ సంజీవ్ కోరారు. శుక్రవారం దుబ్బాక నియోజకవర్గం తొగుట మండలంలో గత తొమ్మిది రోజుల నుంచి జరుగుతున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు కావల్సిన కనీస వేతనం అమలు చేయాలన్నారు. రెగ్యులరైజేషన్ చేయాలన్నారు. ప్రమాద బీమా రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బొల్లం రాజేష్, తొగుట మండల అధ్య క్షులు మరుపల్లీ మహేష్, రాయపోలు మండల అధ్యక్షులు సొక్కమ్ స్వామి, సురంపల్లి గ్రామ అధ్యక్షులు చామంతి నర్సింలు పాల్గొన్నారు

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

గ్రామపంచాయతీ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని చేపట్టిన సమ్మె శుక్రవారానికి తొమ్మిదో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు సమ్మె విరమించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గయ్య, శ్రీని వాస్, మామిడి సంపత్, నరసవ్వ, తాడూరి లక్ష్మి, సదానం దం, నాగరాజు, కార్తీక్ , తిరుమల, వెంకటేశం పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

కార్మికులు అంటే ప్రభుత్వనికి చిన్న చూపు తగదని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి విమర్శించారు. శుక్రవారం మండల కేంద్రంలో 9 రోజుల దీక్ష కొనసాగుతున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పక్షాన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ పంచాయితీ కార్మికులపట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని కక్ష సాధింపు చర్యలకు పాల్పడవద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయితీలో పారిశుద్ధ్య కార్మికులు, స్వీపర్లు, పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్‌లు, డ్రైవరు, కారోబార్లు, బిల్ కలెక్టర్లుగా వివిధ కేటగిరీలో విధులు నిర్వహిస్తున్న వారికి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కావడం లేదని తెలిపారు. గ్రామ పంచాయతీ కార్మికుల పట్ల ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్ప డకుండా సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. మల్టి పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గౌరబోయిన సంపత్ కుమార్, జంగిటి శ్రీనివాస్, ఎండీ హజ్జు, పంచాయతీ కార్మికులు చిట్యాల కనకయ్య, దేవులపల్లి రాజు, దేవులపల్లి బాల నర్సవ్వ, నీలా కలవ్వ, బిళ్ళం బాలయ్య, పిల్లి రవి, పుల్లూరి మల్లేశం, బద్దిపాడగ వెంకన్న, యాదగిరి, కనకయ్య, చరణ్‌లు పాల్గొన్నారు.

నవతెలంగాణ-రాయపోల్

తమ ఆరో గ్యాలనం పణంగా పెట్టి సమాజాన్ని శుభ్రం చేస్తున్న సఫాయి కార్మికుల సమస్యలను పరిష్క రించాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం రాయపోల్ యంపిడిఓ కార్యాలయం ముందు గత తొమ్మిది రోజులుగా సమ్మె చేస్తున్న సఫాయి కార్మికులకు డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనాలను రూ.26 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం నెలకు అతి తక్కువగా ఏడు వేలు చెల్లించడం తగదన్నారు. ఈఎస్ఐ, పిఎఫ్ అమలు చేయకుండా సఫాయి కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సిగ్గు చేటన్నారు. ఆరోగ్య ప్రమాద భీమాను అమలు చేయాలన్నారు. సమ్మెను విచ్చిన్నం చేస్తున్న సర్పంచ్ లు రాజీనామా చేసి శాశ్వతంగా సఫాయి పనుల్లో చేరాలన్నారు. సమ్మెను విచ్చిన్నానికి పాల్పడితే ప్రభుత్వానికి, సర్పంచ్‌లకు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేణు, సఫారీ కార్మికుల యూనియన్ మండల అధ్యక్షులు భరత్, కార్మికులు నరసయ్య లక్ష్మి, రాములు, బాల్ రాజు, ప్రసాద్, యాదగిరి పాల్గొన్నారు.

ఉచిత కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

ఉచిత కుట్టు మిషన్ శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ బాలకృష్ణ అన్నారు. శుక్రవారం నారాయణరావు పేట మండల పరిధిలోని గుర్రాల గొంది గ్రామములో మంత్రి హరీష్ రావు ఆదేశాల మేరకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళలుకు రూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ ఇస్తున్నారని గ్రామంలో మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎల్లారెడ్డి ,ఎంపీటీసీ హరీష్, మాజీ సర్పంచ్ కనకయ్య ,మాజీ ఎంపీటీసీ ముత్యము, మాట్టే బాల్ రెడ్డి, ఏపీఎం ధర్మసాగర్, సీసీ భాగ్యమ్మ, గ్రామ శాఖ అధ్యక్షుడు బాబు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రక్తహీనత లోపాలను తగ్గించేందుకు కేసీఆర్ కిట్



- మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న

నవతెలంగాణ -హుస్నాబాద్ రూరల్

మహిళల్లో రక్తహీనత పోషక ఆహార లోపాలను తగ్గించేందుకు కేసీఆర్ కిట్లు ఎంతగానో ఉపయోగపడతాయని మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రిలో 15 మందికి గర్భిణీ స్త్రీలకు కెసిఆర్ న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడలేని విధం రాష్ట్ర ప్రభుత్వం గర్భిణీ స్త్రీల ఆరోగ్యంకోసం కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేస్తున్నామన్నారు. గర్భిణులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరెంటెంట్ రమేష్ రెడ్డి, కౌన్సిలర్ కొంకటి నళినీ దేవి, గర్భిణీ స్త్రీలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ గ్రామంలో జిల్లా ఆర్యవైశ్య యువజన విభాగం అధ్యక్షులు రావికంటి చంద్రశేఖర్, మండల ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఆశ్రయం ట్రస్ట్ వారి సౌజన్యంతో శుక్రవారం మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ పాల్గొని ప్రారంభించారు. మొత్తం 150 మందికి చికిత్స అందించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ యువజన విభాగం అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ మండల ఎంఆర్ఓ రఘువీరా రెడ్డి, స్థానిక ఎస్సై కృష్ణమూర్తి , ఎంపీపీ బాలేశం , ఎంపీడీవో శ్రీనివాస్ వర్మ సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షుడు నరేష్, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కాచం నవీన్, మహిళా విభాగం అధ్యక్షురాలు హేమలత, జిల్లా కోశాధికారి అత్తిలి లక్ష్మయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బుద్ధ మహేందర్, రాష్ట్ర ప్రత్యేక ఆహ్వానితులు సముద్రాల హరినాథ్, వెంకటయ్య , మండల సంఘం అధ్యక్షులు మడిపడిగ చంద్రశేఖర్ , పట్టణ అధ్యక్షులు కుకుటపు కొండలు, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్లూరి శివకుమార్ కోశాధికారి శ్రీకాంత్ అదనపు ప్రధాన కార్యదర్శి అమర రాము , రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బుద్ధ చిన్న సత్యం నాచారం దేవాలయ ధర్మకర్త బుద్ధ నాగరాజు, మండల ఆర్యవైశ్య నాయకులు వల్లాల వెంకటేష్ అమర రామ్, నివాస్, జిల్లా కిరణ్ కుమార్, ఉప్పల శ్రీనివాస్ ,రాచర్ల లక్ష్మణ్, కృష్ణమూర్తి చిగుళ్లపల్లి వెంకటేశం బుద్ధ లక్ష్మీ నరసయ్య జిల్లా శివకుమార్ మండల ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దళితుల పోరాటానికి 20న సంఘీభావ సదస్సు



నవతెలంగాణ -దౌల్తాబాద్

జగదేవపూర్ మండలం తిమ్మాపూర్ దళితుల పట్ల కుల వివక్ష,అంటరానితనానికి వ్యతిరేకంగా దళితులు చేస్తున్న పోరాటానికి సంఘిబావ సదస్సు ఈ నెల 20 న సిద్దిపేటలో నిర్వహించనున్నట్లు జిల్లా దళిత సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ప్రకటించింది. దౌల్తాబాద్ లో శుక్రవారం వి ఆర్ఆర్ ఫంక్షన్ హాల్లో దళిత సంఘాలు సమావేశమయ్యాయి. ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పెద్ద లింగన్నగారి .శంకర్, తెలంగాణ యంఆర్పిఎస్ జాతీయ వర్కింగ్ అధ్యక్షుడు గుర్రాల శ్రీనివాస్, జాతీయ మాలమహానాడు రాష్ట్ర జనరల్ సెక్రటరి కరికే శ్రీనివాస్‌లు మాట్లాడుతూ ఆధునిక యుగంలో అంటరానితనం పాటించడం సిగ్గు చేటన్నారు. దౌల్తాబాద్ మండల పరిధిలోని సూరంపల్లి గ్రామంలో అట్రాసిటీ కేసు నిందితులు, దళిత జర్నలిస్టులను దూషించిన జర్నలిస్టుపై నమోదైన అట్రాసిటీ కేసులను కావాలనే నీరుగారుస్తున్నారన్నారు. నిందితులను వెంటనే అరెస్టు చేసి రిమాండ్ చేయాలన్నారు. నిందితులను అరెస్టు చేయకుండా కలిసి వుండాలని పోలీసులు చెప్పడం తగదన్నారు. పోలీసులు నిర్లక్ష్యం, వివక్షను వీడకపోతే ఉద్యమం చేపడతామన్నారు. 20న సిద్దిపేటలో జరిగే సదస్సుకు బాధితులు,సాక్షులు,దళిత బహుజనులు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఈ సమావేశంలో మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి తుమ్మ శ్రీనివాస్, దండోరా రాష్ట్ర నాయకులు డప్పు శివరాజ్,డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు,మండల నాయకులు గువ్వలేగి సాయిలు, సబ్బగ యాదగిరి,ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యం పట్ల వైద్యుల నిర్లక్ష్యం

- ఆసుపత్రిలో బయోమెట్రిక్ ఏర్పాటు చేయాలి
- భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు రోగులకు అందుబాటులో ఉండటం లేదని, గర్భిణీ,ప్రసూతి స్త్రీలకు క్రమంగా చూడవలసిన వైద్యులు మహిళల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మహిళ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆసుపత్రిలో ప్రసూతి మహిళలకు న్యూట్రిషన్ కిట్లు సరైన సమయంలో అందరికి అందడం లేదన్నారు సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్ రెడ్డి ప్రోత్సాహంతోనే వారంలో ఒకటి రెండు సార్లు మాత్రమే వంతుల వారిగా విధులకు హాజరై ప్రజా ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో బయోమెట్రిక్ ను ఏర్పాటు చేయాలని కోరారు . ప్రజా ఆరోగ్యం పట్ల అంకితభావం నిబద్ధతతో పనిచేయాలని లేకుంటే భారత జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా ఆందోళనకు సిద్ధం అవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా నాయకురాల్లు నేలవేని స్వప్న, పెద్ది నిర్మల పాల్గొన్నారు.

సీఎం కెసీఆర్ ముందుచూపుతోనె చెక్‌డ్యాంల ఏర్పాటు



నవతెలంగాణ-కోహెడ

ముఖ్యమంత్రి కెసీఆర్ ముందుచూపుతోనె రైతుల సంక్షేమం కోసం చెక్‌డ్యాంల ఏర్పాటు చేశారని ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని బస్వాపూర్, ఆరెపల్లి గ్రామాలలో మోయతుమ్మెదవాగును ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా చెక్ డ్యామ్ వద్ద గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చెక్‌డ్యాంల ఏర్పాటుతో భూగర్భ జలాలు పెరుగుతాయని ముందుచూపుతో చెక్ డ్యాములు నిర్మించడం జరిగిందని, వర్షాలు లేని సమయంలో కూడా చెక్ డ్యాముల వల్ల ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరెపల్లి సర్పంచ్ లావుడ్య సరోజన దెవేందర్, బస్వాపూర్ గ్రామ సర్పంచ్ ఎడబోయిన సత్తయ్య, మాజీ ఎంపీటీసీ కొక్కుల రమేష్, మాజీ సర్పంచ్ చింతల బాలనర్సూ, నాయకులు శ్రీనివాస్, ఎండీ ఇక్బాల్, ద్యావర శ్రీనివాస్, బండి సంపత్, తాటిపాముల సుధీర్, మాంకాల రమేష్, ఎడబోయిన కనకయ్య, బందెల భూపతి, తాటిపాముల రాయరాం, జనార్ధన్, రాజు, రవీందర్, రాకేష్, రాజు, తదితరులు పాల్గోన్నారు.

అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న దుబ్బాక

- ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్: దుబ్బాక నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని మెదక్ పార్లమెంటు సభ్యులు, సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలో రాయపోల్ మండలం షేర్ పల్లి బందారం మాజీ సర్పంచ్ చంద్రంతో కలిసి మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు ప్రత్యేక దృష్టితో దుబ్బాక నియోజక వర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆయన చెప్పారు. అంతేకాకుండా పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అంది స్తానని ఆయన చెప్పారు. అనంతరం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్‌తో కలిసి షేర్‌పల్లి బందారం మా జీ సర్పంచ్ చంద్రం ఇంటికి వెళ్లారు. అక్కడి నుంచి గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళితో కలిసి కౌన్సిలర్ గోపాల్ రెడ్డి ఇంటికి చేరుకుని యోగక్షేమాలు తెలుసుకున్నారు. కౌన్సిలర్ రహీం, నాయకులు రమేష్, వినయ్ రెడ్డి, శ్రీనివాస్ ఉన్నారు.

గజ్వేల్ అన్ని రంగాల్లో అభివృద్ధి



నవ తెలంగాణ -గజ్వేల్ : గజ్వేల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని బీఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నవాజ్ మేరా, 19 వార్డు కౌన్సిలర్ గుంటుకు శిరీష రాజు, బీఆర్ఎస్ పార్టీ మీడియా ఇన్చార్జి హైమద్ అన్నారు. శుక్రవారం సీఎం మిని క్యాంప్ ఆఫీస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తామన్నారు. 2023 తిరిగి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంతో పాటు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని వారు పేర్కొన్నారు. నియోజకవర్గంలో 175 గ్రామాలు, మున్సిపల్‌లో 20 వార్డులు అభివృద్ధి చెందుతున్నాయన్నారు.

మాల మహానాడు జిల్లా గౌరవ సలహాదారునిగా బాలయ్య



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

తెలంగాణ మాల మహానాడు సిద్దిపేట జిల్లా గౌరవ సలహాదారునిగా హుస్నాబాద్‌కు చెందిన నోముల బాలయ్యను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ తెలిపారు. అంబేద్కర్, పూలే ఆలోచన విధానంతో జిల్లాలో సమన్వయతో పనిచేస్తున్న బాలయ్యను గుర్తించినట్లు పేర్కొన్నారు. బాలయ్యను సలహాదారునిగా నియమించడం పట్ల హుస్నాబాద్, అక్కన్నపేట మండలాల నాయకులు హర్ష వ్యక్తం చేశారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిక్ వైద్యం



నవతెలంగాణ-గజ్వేల్

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత డయాబెటిక్ ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని డయాబెటిక్ సెక్రటరీ లయన్ జి ఆర్ సుజాత అన్నారు. శుక్రవారం లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గుడాల రాధాకృష్ణ, సెక్రెటరీ సంజయ్ గుప్తా ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిక్ కార్యక్రమాన్ని లయన్ జి ఆర్ సుజాత ప్రారంభించి ఉచిత డయాబెటిక్ కిట్ పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిక్ చెకప్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు నేతి శ్రీనివాస్, లయన్ నాగేందర్, లయన్ దొంతుల సత్యనారాయణ,డాక్టర్ బాలముత్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు రైతు బీమా చేసుకోవాలి



నవతెలంగాణ-వర్గల్

అర్హులందరు రైతు భీమా చేసుకోవాలని గ్రామీణ వ్యవసాయ విస్తరణ అధికారి సంతోష్ కుమార్ అన్నారు. శుక్రవారం గౌరారం క్లస్టర్ పరిధిలోని రైతుల వద్ద దరఖాస్తులను తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. 18 నుండి 59 సంవత్సరాలు వయసుగల వారు రైతు భీమా చేసుకోవాలన్నారు.

పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఐలేష్ యాదవ్



నవతెలంగాణ-ములుగు

బీఆర్ఎస్ గజ్వేల్ మండల అధ్యక్షుడు బెండే మధు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చిగురుపల్లి సర్పంచ్ చంద్రమోహన్ రెడ్డిల పుట్టినరోజు సందర్భంగా ములుగు మండల యాదవ సంఘం అధ్యక్షులు ఐలేష్ యాదవ్ శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ మార్కుకు మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి దయాకర్ రెడ్డి సిద్ధులు గౌడ్ చిగురుపల్లి కన్నా యాదవ్ రవి యాదవ్ పాల్గొన్నారు

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-మర్కూక్

మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన ఉప్పరి సాయిలు అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతిచెందాడు. శుక్రవారం మర్కూక్ ఎంపీపీ పాండు గౌడ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి,భాధిత కుటుంబానికి రూ. 5వేల ఆర్థిక సాయం అందజేశారు.మృతుడికి రైతు భీమా రూ. 5 లక్షల వారం రోజులలోపు వచ్చేలా చూడాలని వ్యవసాయ విస్తరణ అధికారి రజిని కాంత్ కు సూచించారు. ఆయనతో పాటు మర్కూక్ మండల ముదిరాజ్ సభ సంఘం అధ్యక్షులు పిట్ల సత్యనారాయణ ముదిరాజ్, నాయకులు ఉప్పరి యాదగిరి, మేకల శ్రీనివాస్ బోయిని ఆంజనేయులు ఉపేందర్, చెక్కలి రమేష్, తదితరులున్నారు.

పేదరికం పెన్సిల్ గీత లాంటిది రబ్బర్‌తో తుడిచేయాలి

- ప్రజాహిత ఫౌండేషన్ అధినేత మామిడి మోహన్ రెడ్డి





నవతెలంగాణ- చేగుంట

పేదరికం అనేది పెన్సిల్ గీత లాంటిదని, దానిని రబ్బర్తో చెరిపివేయాలని ప్రజాహిత ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ నాయకులు మామిడి మోహన్ రెడ్డి పేర్కొన్నారు. చేగుంటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రజాహిత ఫౌండేషన్ అధినేత బిఆర్ఎస్ నాయకులు మామిడి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో చేగుంట, నర్సింగ్ మండలాల్లోని 13 ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన 62 మంది విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులను శాలువాలతో సన్మానం చేసి, మెమొంటోతోపాటు నగదు పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా మామిడి మోహన్ రెడ్డి మాట్లాడుతూ పిల్లల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో పిల్లల్ని చదివించడం గొప్ప విశేషమని, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేటర్లకు దీటుగా డిజిటల్ క్లాసులు ఏర్పాటు చేశారని, అన్నారు.పాఠశాలల్లో విద్యార్థులకు కావలసిన అన్ని రకాల చదువులతో పాటు, డిజిటల్ విద్యను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన, సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం, ఉచిత పుస్తకాలు, యూనిఫామ్ లను అందిస్తుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తూ కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులను ప్రోత్సహించే విధంగా తమ ఫౌండేషన్ ద్వారా దుబ్బాక నియోజకవర్గంలో చదువుతున్న విద్యార్థులకు పుస్తకాలు, నోటుబుక్కులు, పరీక్ష ప్యాడ్లను అందించి వారిని ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్లు అవసరానికి నిమిత్తం మాత్రమే వాడాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకువచ్చి వారి ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. క్రమశిక్షణ లేని జీవితం వృధా అయిపోతుందని, క్రమశిక్షణ ఉంటే మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రమేష్, మక్కా రాజుపేట హెచ్ఎం అమర్ శేఖర్ రెడ్డి, స్థానిక ఎంపిటిసి అయిత వెంకట్ లక్ష్మి రఘు రాములు, ఎస్ఎంసి చైర్మన్ నాగరాజు, ఉపాధ్యాయులు మాధవి, లక్ష్మణ్, వెంకటేష్, జి పాండు, మనోహర్ రావు, మల్లారెడ్డి, అల్లం ఆంజనేయులు, శ్రీనివాస్, ఫౌండేషన్ సభ్యులు శ్రీనివాస్, అందే చింటూ, వంగ సుదర్శన్, నల్ల ఆంజనేయులు, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాయమాటలతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్

- మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి



నవతెలంగాణ-కోహెడ

నీళ్ళు, నిధులు, నియామకాలంటూ మాయ మాటలు చెప్పి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని చెంచల్‌చెర్వుపల్లి గ్రామంలో పల్లె పల్లెకు ప్రవీణ్ అన్న. గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి, పార్టీలోకి చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులకు మూడు ఎకరాల భూమి, ఇంటికో ఉద్యోగం, రైతు రుణమాఫీ, డబుల్‌బెడ్ రూమ్‌లలో ఏ ఒక్క హామి నెరవేర్చకుండా ప్రజల్ని మోసం చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నపుడు ఐదు సంవత్సరాలలో 10 వేల ఇందిరమ్మ ఇల్లు ఇచ్చామని, ప్రస్తుత ఎమ్మెల్యే ఒక్క డబుల్ బెడ్ రూం కూడా ఇవ్వలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బస్వరాజ్ శంకర్, మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు సంపత్‌రావు, ఎంపీటీసీ బోయిని నిర్మల జయరాజు, మాజీ సర్పంచ్‌లు శెట్టి సుధాకర్, భీంరెడ్డి మల్లారెడ్డి, కిసాన్‌సెల్ అధ్యక్షుడు భీంరెడ్డి తిరుపతిరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతకింది శంకర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూలం శ్రీనివాస్‌గౌడ్, సోషల్ మీడియా మండల కో ఆర్డినేటర్ మహమ్మద్ రఫీ, హుస్నాబాద్ కిసాన్ సెల్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు బండిపల్లి నారాయణగౌడ్, బందేల బాలకిషన్, వేల్పుల వెంకటస్వామి, సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ప్రవీణ్, రాంచంద్రం, శ్రీనివాస్, చంద్రారెడ్డి, అశోక్‌రావు, కిషన్, జనార్ధన్, తూటి రాజిరెడ్డి, సంపత్, రవీందర్, రాచూరి శ్రీనివాస్, శ్రీకాంత్, పిడిశెట్టి సాయి, చందూ, సంపత్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గూడ స్వామి, నర్సింహారెడ్డి, కార్యకర్తలు, పాల్గొన్నారు.

సిద్ధన్నపేటలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమంపై అవగాహన



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం సిద్ధన్నపేట గ్రామంలో ఎంపీటీసీ బెదురు తిరుపతి ఆధ్వర్యంలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగారు. గ్రామస్తులకు డ్రైడే ఫ్రైడేపై అవగాహన కల్పించారు. దోమలు రాకుండా ఉండాలని, ప్రతి ఒక్కరూ వారంలో ఒకరోజు నీటి నిల్వ చేసే పాత్రలన్నింటినీ కనీసం ఆరు గంటల పాటు ఆరబెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు డాకూరి భాస్కర్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ భాస్కరా బట్ల, అంగన్వాడి టీచర్లు భవాని,లావణ్య, ఆశా వర్కర్లు మమత, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్ షిప్‌లను వెంటనే విడుదల చేయాలి

- ఏఐఎస్ఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శేఖర్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్‌లను విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడొద్దని ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట ఆర్గనైజింగ్ సెక్రటరీ చిట్యాల శేఖర్ అన్నారు. శుక్రవారం హుస్నాబాద్‌లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రాష్ట్ర ప్రభుత్వ విద్యార్థి వ్యతిరేక విధానాలకు నిరసన తెలిపారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, రీయింబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థ పూర్తిగా కార్పొరేట్ చేతుల్లోకి వెళ్లిపోయేటట్టుగా ప్రభుత్వం కుట్రలు పన్నుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో బానోతు నవీన్, చందు అరవింద్, శ్రీను, ప్రవీణ్ రాకేష్ పాల్గొన్నారు.


మంత్రి ఆశీర్వాదం తీసుకున్న నేతలు



నవతెలంగాణ- గజ్వేల్

రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావును గజ్వేల్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు చంద్రమోహన్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ గజ్వేల్ మండల అధ్యక్షులు బెండ మధు జన్మదిన సందర్భంగా ఆశీర్వాదం తీసుకున్నారు. శుక్రవారం ఇరు నేతల జన్మదిన సందర్భంగా మంత్రిని కలిసి పూల మొక్కల అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉండి వారి మన్నలు పొందాలని వారికి సూచించారు. గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరంగా కృషి చేయాలన్నారు. ప్రజా సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, గజ్వేల్ మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

ఘనంగా జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-మర్కూక్

బీఆర్ఎస్ పార్టీ గజ్వేల్ మండలాధ్యక్షులు బెండ మధు, శ్రీగిరిపల్లి సర్పంచ్ గజ్వేల్ సర్పంచుల ఫోరం అధ్యక్షులు చెఱుకు చంద్రమోన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం మర్కూక్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి మర్కూక్ బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మండలాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ ,ఆధ్వర్యంలో మ్యాకల కనకయ్య వ్యవసాయ క్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి శాలువాతో సత్కరించి , జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.

గుండెపోటుతో ఉపాధ్యాయుడి మృతి



నవతెలంగాణ-గజ్వేల్ : పట్టణంలోని ఆఫీసర్స్ కాలనీలో నివాసముంటున్న ఉపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి గురువారం గుండెపోటుతో హఠాన్మరణ చెందారు. రాయపూర్ మండలం వడ్డేపల్లిలో పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి మృతి చెందారని తెలిసి యం.ఎల్సీ. కూర రఘోత్తమరెడ్డి గజ్వేల్ స్వగృహంలో వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తీవ్ర సంతాపం తెలిపారు. జిల్లా అధ్యక్షుడు శశీధర్ శర్మ, గజ్వేల్ మండల శాఖ అధ్యక్షుడు ఊడెం వేమారెడ్డి ప్రధాన కార్యదర్శి లింగం గౌడ్, రాయపోల్, మర్కుక్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజశేఖర్, నాగరాజు, రామకృష్ణారెడ్డి కుమార్, రాష్ట్ర నేతలు రామకృష్ణారెడ్డి హన్మంతరెడ్డి, కనకరాములు, సత్యనారాయణరెడ్డి, షాబోద్దీన్ , జిల్లా కార్యదర్శి వెంకటేష్ గౌడు ,చారి ,జానకీరామ్ రెడ్డి, బషీర్, సుధాకర్ రెడ్డి, భూపాల్ రెడ్డి తదితరులు శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

భక్తులకు భద్రాచల తలంబ్రాల పంపిణీ



నవతెలంగాణ -గజ్వేల్ : భద్రాచల దేవస్థాన ముత్యాల తలంబ్రాలను శుక్రవారం శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ ఆధ్వర్యంలో సరస్వతీ శిశు మందిర్ లో భక్తులకు అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు మాట్లాడుతూ శ్రీరామ అంటే సమస్త శుభాలు కలుగుతాయని ఆయన చెప్పారు. రామ అంటే రొమరొమాన్ని మైమరపించే మహా మంత్రం శ్రీరామ మంత్రం అన్నారు. రామ నామమే శాశ్వతమన్నారు. రామ నామాన్ని ప్రతిరోజు లిఖించి తరించాలన్నారు. భక్తులకు ముత్యాల తలంబ్రాలు అందజేయడం ఆ శ్రీరాముని ఆజ్ఞ అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక సమరసత రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల నరేష్ బాబు, యెల్లు రాం రెడ్డి, సిలివేరి జనార్ధన్, అయిల మహేందర్, సాంబారం ప్రకాష్, ఉప్పల మధు, మేరే శ్రీను, రంగాచారి పాల్గొన్నారు.

నవతెలంగాణ

యువత స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలి

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం



యువత స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలని బొల్లారం బీజేపీ పార్టీ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి అన్నారు. బొల్లారంలోని జ్యోతి నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన అరవింద్ హెయిర్ సెలూన్‌ను శుక్రవారం ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. స్వయం ఉపాధితో మరెందరికో ఉపాధిని ఇవ్వాలన్నారు. తాను రాజకీయాల్లోకి రాకముందు స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించినట్టు చెప్పారు. తద్వారా పేదలకు, కార్మికులకు అండగా నిలుస్తూ.. వారికి ఏ కష్టం వచ్చినా తనవంతుగా సాయం చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివ, భాను చందర్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

సాయి చందు మరణం తీరనిలోటు

టాంక్ బండ్ పై సాయిచంద్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

నవ తెలంగాణ- దౌల్తాబాద్ :



సాయిచంద్ ఒక వ్యక్తి కాదు తెలంగాణకు ఒక ఆస్థి, ఆయన్ను కోల్పోవడం రాష్ట్రానికి తీరని లోటు.తెలంగాణ ఉద్యమానికి, బిఆర్ఎస్ పార్టికి సాయి చంద్ చేసిన సేవలు మరువలేనివని మెదక్ ఎంపీ బిఆర్ఎస్ సిద్ధిపేట జిల్లా అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు.మండల కేంద్రంలోని వీఆర్ఆర్ గార్డెన్స్ లో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రణం శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉద్యమకారుడు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయి చంద్ సంతాప సభలో పాల్గొని సాయిచంద్ చిత్రపటానికి పూలమాల వేసి మౌనం పాటించి నివాళులర్పించి మాట్లాడుతూ రాతి గుండెల్ని సైతం కరిగించిన గాత్రం సాయిచంద్ చనిపోయడనే వార్త జీర్ణించుకోలేక పోతున్నాం అన్నారు. అత్యంత చిన్న వయస్సులోనే చనిపోవడం బాధాకరంఅన్నారు.

సాయి చంద్ పాటలు అందరినీ కదిలిస్తాయ్

- డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పెద్దలింగన్నగారి శంకర్

తెలంగాణ కళాకారుడు, మలిదశ ఉద్యమ సమయంలో తన గాత్రంతో ఉద్యమకారుల్లో స్ఫూర్తిని రాజేసిన గాయకుడు సాయి చంద్ మరణం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ తమ్ముడు సాయి చంద్ లేడని ఊహించుకుంటేనే బాధ గా ఉందని చిన్న వయసు లో చనిపోవడం దురదృష్టమన్నారు. టీఎంఆర్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్, మాల మహానాడు రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కరికే శ్రీనివాస్,సీనియర్ జర్నలిస్ట్ బండారు రాజు, మాల మహానాడు నేత ర్యాకం శ్రీరాములు మాట్లాడుతూ సాయి చందుతో తమకు ఉన్న అనుబంధాలను నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అల్లి శేఖర్ రెడ్డి,సర్పంచుల ఫోరం అధ్యకులు పూజిత వెంకట్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బండారు దేవేందర్,ఆయా గ్రామాల ఎంపీటీసీలు,సర్పంచులు బిఆర్ఎస్ కార్యకర్తలు, దళిత బహుజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

గ్రామాలలో పంటల సాగు వివరాలు నమోదు

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ మండలంలోని నాగారం గ్రామాలలో శుక్రవారం వ్యవసాయ విస్తరణ అధికారి టి.ప్రణీత వానకాలం పంట సాగు వివరాలు నమోదు చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి గ్రామంలోని రైతులు తమ పంటల వివరాల నమోదు కు సహకరించాలని కోరారు.

కార్మికులతో వెట్టి చాకిరి

నవ తెలంగాణ-మిరు దొడ్డి

మల్టీపర్పస్ పనులతో కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం వెట్టి చాకిరి చేయిస్తుందని సిఐటియు మండల కార్యదర్శి అంజయ్య అన్నారు. గ్రామపంచాయతీలో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మిరుదొడ్డి మండల కేంద్రంలో వివిధ గ్రామాలకు చెందిన గ్రామపంచాయతీ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న సమ్మెలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని విమర్శించారు. మల్టీ పర్పస్ పనులతో కార్మికులను అధికారులు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. పనికి తగ్గ వేతనం లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులు సమ్మె చేస్తున్న ప్రభుత్వం నేటికీ మొద్దు నిద్ర వీడడం లేదన్నారు. ప్రభుత్వం



కార్మికులకు అనుకూలంగా స్పందించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకుడు అంజయ్య కార్మికులు సురేందర్, రాము, దుర్గయ్య పలువురు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

జిపి కార్మికులు పట్ల రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న మొద్దు నిద్ర వీడాలని సీఐటీయూ మండల నాయకులు ఎండి సాదిక్ అన్నారు. దుబ్బాక మండలంలో గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన రాష్ట్రవ్యాప్త సమ్మె 9వ రోజుకు చేరుకున్న సందర్భంగా సీఐటీయూ



మండల నాయకులు మద్దతు తెలిపి మాట్లాడారు. ఏళ్ల తరబడి గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించక పోవడం బాధాకరమన్నారు. పొద్దున లేచి నుండి గ్రామాల్లో సాయంత్రం వరకు పనులు చేస్తూ అనారోగ్యం బారినపడి చనిపోతున్న వారిని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించకపోవడం విడ్డూరం అన్నారు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలను పెంచి , మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జిపి కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్, ఉద్యోగ భద్రత, భీమ సౌకర్యాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జీపీ కార్మికుల సమస్యల పరిష్కారంలో చలనం లేదని విమర్శించారు.కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు ప్రశాంత్, శ్రీను,రవి, శ్రీకాంత్, దుర్గవ్వ, ఎల్లవ్వ, బాబాయి, లచ్చవ్వ తదితరులు పాల్గొన్నారు.

బ్లాస్టింగ్‌తో ఇండ్లపై ఎగిసిపడుతున్న రాళ్లు

ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న మెగా కంపెనీ.!?

నవతెలంగాణ - చిన్నకోడూరు

ప్రాజెక్టు పనులు ప్రజల ప్రాణాలకు సంకటంగా మారాయి... బ్లాస్టింగ్ లతో ప్రజల బ్రతుకులకు భరోసా లేక కొట్టుమిట్టాడుతూ భద్రత కోసం ఎదురుచూస్తున్న ఘటన సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండల పరిధి ఎల్లాయపల్లి మధిర కాసారంపల్లిలో గురువారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. కాసారంపల్లి సమీపాన నిర్మిస్తున్న కాళేశ్వరం ప్రాజెక్టులోని లింకు- 4, ప్యాకేజీ-2 లో పగలు రాత్రి అనే తేడా లేకుండా ఇష్టారీతిన మెగా కంపెనీ అధికారులు బ్లాస్టింగ్ లు నిర్వహిస్తున్నారు. బ్లాస్టింగ్ తో గ్రామ ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని జీవనం కొనసాగించాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ.. లింక్-4 ప్రాజెక్టులో తరచూ బ్లాస్టింగులు నిర్వహించి ఆస్థి నష్టం కలిగిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రాజెక్టు ఇరువైపుల ఉన్న నివాసితులకు ముందస్తుగా ఏలాంటి సమాచారం ఇవ్వకుండా బ్లాస్టింగులు చేయడం వల్ల ఎప్పుడు ఏమైతుందో అని భయం భయంతో రోజులు గడుపుతున్నామన్నారు. ఏ సమయంలో ఏ వైపు నుంచి ఏ రాయి వచ్చి పడతాయోననీ బిక్కు బిక్కు మంటూ జీవనం కొనసాగించాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. గ్రామానికి చెందిన కాసారం రాజిరెడ్డి ఇంటి రేకులపై రాళ్లు పడి రేకులు ధ్వంసం అయ్యాయన్నారు. దీంతో స్థానికులు ప్రాజెక్టు దిగువ స్థాయి అధికారులను బ్లాస్టింగ్ పై ప్రశ్నించగా రేకులే కదా తిరిగి ఇప్పిస్తామని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని తమ గోడును వెళ్లబుచ్చారు. బ్లాస్టింగ్ లతో గ్రామం బెంబేలెత్తుతున్న మెగా కంపెనీ అధికారులు మాత్రం అంటి ముట్టనట్లుగా



పనులు కొనసాగించడం విశేషం. దీంతో భయాందోళనతో ఉన్న గ్రామస్తులు గురువారం ప్రాజెక్టు పనులను అడ్డుకోవడానికి సిద్ధం అయ్యారు. సమాచారం అందుకున్న స్థానిక ఎస్ ఐ శివానందం ఘటన స్థలానికి చేరుకొని స్థానికులను సముదాయించే ప్రయత్నం చేశాడు. దీంతో సంతృప్తి చెందని ప్రజలు సమస్య పరిష్కారం తక్షణమే కావాలని పట్టుపట్టారు. దీంతో ఎస్సై ప్రాజెక్టు అధికారులతో త్వరితగతిన మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని వ్యక్తిగత హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

రెవెన్యూ డివిజన్ సాధనకై ఏకం కావాలి

జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగళ్ల పరమేశ్వర్

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధనకై అన్ని రాజకీయ,కుల సంఘాలు ఏకం కావాలని జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగళ్ల పరమేశ్వర్ అన్నారు. చేర్యాల రెవిన్యూ డివిజన్ సాధన సమితి సమావేశం చేర్యాల మండల కేంద్రంలోని వాసవి గార్డెన్ లో శుక్రవారం నిర్వహించారు. సమావేశంలో జేఏసీ చైర్మన్ పరమేశ్వర్, జెడ్పిపి ఫ్లోర్ లీడర్ గిరి కొండల్ రెడ్డి, సిపిఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి మాట్లాడుతూ ఈనెల 24న చలో కలెక్టరేట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.చేర్యాల నాడు తాలుకాగా, నియోజకవర్గ కేంద్రంగా వెలుగు వెలిగి నేడు పూర్తిగా అస్తిత్వాన్ని కోల్పోయిందని, మన ప్రాంత అస్తిత్వం కోసం అన్ని రాజకీయ పార్టీలు, కుల సంఘాలు ఏకమై జేఏసీ ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అధికార బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈ ప్రాంత బిడ్డలుగా ఎమ్మెల్యేను, ముఖ్యమంత్రిని ఒప్పించి రెవెన్యూ డివిజన్ ప్రకటన చేయించాలని సూచించారు. రెవెన్యూ డివిజన్ సాధనకై ఈనెల 24న చేర్యాల నుండి సిద్దిపేట కలెక్టరేట్ వరకు బైక్ ర్యాలీగా తరలి వెళ్లి ధర్నా చేపట్టి అనంతరం కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష చేసిన నాయకులు పుర్మ ఆగం రెడ్డి, ఆది శ్రీనివాస్, అందే అశోక్,



మల్లిగారి యాదగిరి, దాసరి కళావతి, బొమ్మగోని అంజయ్యఅవు శర్ల యాదయ్య, తడక లింగం, గూడ రాజిరెడ్డి, తాడెం ప్రశాంత్, గద్దల మహేందర్, బండి చంద్రయ్య, బసవగల్ల సిద్దయ్య, ఈరి భూమయ్య, బుడిగే గురువయ్య, బుట్టి సత్యనారాయణ, బిజ్జ రాము, బుట్టి బిక్షపతి, చెరుకు రమణారెడ్డి,ఆలేటి యాదగిరి, కూకట్ల బాలరాజు, సనాది భాస్కర్, ముస్త్యాల యాదగిరి, సుంకరి శ్రీధర్, కొంగరి వెంకటస్వామి, ఆముదాల రంజిత్ రెడ్డి, శెట్టి పల్లి సత్తిరెడ్డి, బండారి సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించేందుకే పల్లె దావకానాలు

జిల్లా కలెక్టర్ రాజర్షి షా



నవతెలంగాణ వెల్దుర్తి.

గ్రామీణ ప్రజలకు మరింత మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం పల్లె దావకానల ను ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజార్షి షా అన్నారు శుక్రవారం వెల్దుర్తి మండల పరిధిలోని కుకునూర్ వెల్దుర్తి ప్రభుత్వ పాఠశాలలో కొనసాగుతున్న మన ఊరు మనబడి పనులను జిల్లా విద్యాధికారి తో కలిసి పరిశీలించారు ప్రభుత్వం పాఠశాలలో మౌలిక వసతుల కల్పన కొరకు మన ఊరు మనబడి పథకంతో కోట్ల నిధులు మంజూరు చేసిందని కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వహించకుండా ఆగస్టు మొదటి వారం లోపు పూర్తి చేయాలన్నారు వెల్దుర్తి పంచాయతీకి రెండు పల్లె దావకానలు మంజూరు అయ్యాయని వాటి టెండర్లు కూడా పూర్తయ్యాయని తెలిపారు అందులో మండల కేంద్రానికి ఒకటి శేరీల గ్రామంలో ఒకటి నిర్మాణానికి నిధులు కూడా మంజూరయ్యాయి త్వరలోనే కాంట్రాక్టర్ పనులు ప్రారంభించి నిర్మాణాలు త్వరగా చేపట్టాలని అన్నారు ప్రజలకు మరింత మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యన్నారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు గదులు ప్రాథమిక పాఠశాలలో మూడు గదులు శిధిలమై ఉన్నాయని వాటిని కూల్చివేసి కొత్త భవనాలను నిర్మాణాలు చేపట్టాలన్నారు పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మిస్తే బాగుంటుందని కలెక్టర్ తెలిపారు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు ఇచ్చినప్పటికీ చిన్న చిన్న సమస్యలు ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు కుకునూరు దామరంచ వెళ్లే రహదారికి ఇరువైపులా మొక్కలు పడిపోయాయి వాటిని తొలగించి కొత్త మొక్కలు నాటి సంరక్షించాలని నిర్లక్ష్యం చేయవద్దని ఎంపీడీవో కు సూచించారు. అదనపు కలెక్టర్ ఫాతిమాసింగ్ జిల్లా విద్యాధికారి రాధా కిషన్ ఎంపీడీవో వెంకటలక్ష్మి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య ఆయా శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

వన దుర్గ మాతను దర్శించుకున్న నూతన ఆర్డీవో



నవతెలంగాణ -పాపన్నపేట,

మెదక్ నూతన ఆర్డీవో గా బాధ్యతలు చేపట్టిన అంబదాస్ రాజేశ్వర్ మొదటిసారిగా ఏడుపాయల వన దుర్గ భవాని మాతను శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సారా శ్రీనివాస్ ఆలయ సిబ్బంది వేద పండితులు ఆలయ మర్యాదల ప్రకారం ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఆయన అమ్మవారిని దర్శించుకునే ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా ఆలయ ఈవో నూతన ఆర్డీవోను శాలువాతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు .

పేదింటి వదువు వివాహానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

మనోహరాబాద్ మండలం పర్కిబండ పంచాయతీ పరిధిలోని తుపాకులపల్లి గ్రామానికి చెందిన శీలం శంకరయ్య కూతురు వివాహానికి సామాజిక కార్యకర్త, ప్రముఖ సంఘ సేవకులు శివ్వంపేట జడ్పీటీసి పబ్బ మహేశ్ గుప్త ఆదేశాలతో బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు మంచ శ్రీరాం పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. శుక్రవారం గ్రామంలోని నిరుపేద వదువు వివాహానికి పబ్బ మహేష్‌గుప్త ఆదేశాలతో అందజేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు బొల్లెబోయిన నర్సింలు, వార్డు సభ్యులు గాంతి. అంజనేయులు, నాయకులు నరేష్, శ్రీశైలం, అంబాదాస్, రమేష్, శ్రీకాంత్, ప్రవీన్‌సింగ్, గండి కుమార్, మహేస్, వెంకటేష్, చింటు, శివ్వయ్య, స్వామి పాల్గొన్నారు.

పచ్చిరొట్ట ఎరువులతో భూసారం వృద్ధి

నవతెలంగాణ-బెజ్జంకి : పచ్చిరొట్ట ఎరువులతో భూసారం వృద్ధి చెంది ఆశించిన పంట దిగుబడులు వస్తాయని ఏఓ బండ సంతోష్ తెలిపారు.శుక్రవారం మండల పరిధిలోని కల్లేపల్లి గ్రామంలో సాగుచేసిన జీలుగా క్షేత్రాన్ని ఏఓ సంతోష్, ఏఈఓ మౌనిక రైతులతో కలిసి సందర్శించి పరిశీలించారు. చౌడు నేలల్లో జీలుగను సాగుచేసి వరి నాటు ముందు సమయంలో కలియ దున్నాలన్నారు.

కులాలకు అతీతంగా కలసి ఉండాలి



నవతెలంగాణ-జగదేవపూర్ : జగదేవపూర్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో శుక్రవారం రాష్ట్ర ఎఫ్డిసి చైర్మన్ ప్రతాప్ రెడ్డి, ఆర్డీవో విజయేందర్ రెడ్డి, ఏసీపీరమేష్, సిఐ రాజశేఖర్ , ఎంపీపీ బాలేశం గౌడ్ పిఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనా రెడ్డి ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు కిరణ్ గౌడ్, జగదేవపూర్ తహశీల్దార్ రఘువీరారెడ్డి, ఎస్సై కృష్ణమూర్తిలు గ్రామస్థులతో కలసి పౌర హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం గ్రామస్థులతో కలిసి సహపంక్తి భోజనలు చేశారు. మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,మార్కెట్ వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ లక్ష్మీ రమేష్, నాయకులు రాము,మహేష్, రాజు,సుమన్ గౌడ్,మహేందర్, శ్రీశైలం, సత్యనారాయణ, లక్ష్మణ్, బల్ నర్సు, ఉప్పలయ్య, కుమార్, సుదర్శన్, కనకరాజు, మహేష్, సత్యం, కనకయ్య, రాజయ్య, మహేష్,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.